News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :44 | ఖమ్మం | శనివారం,మార్చి 30, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కేకే..

# కాంగ్రెస్ లో చేరికపై చర్చ

బీఆర్ఎస్ ను వీడిన రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు

కాంగ్రెస్ లో చేరికపై రేవంత్ తో చర్చించిన కేకే

కడియం శ్రీహరి కూడా పార్టీ మారుతున్నట్లు ప్రచారం



**సీకే న్యూస్ హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతూనే ఉన్నాయి. తాజాగా బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. బీఆర్ఎస్ లో అత్యున్నత పదవులు అనుభవించిన కేకే... ఆ పార్టీని వీడుతారని ఎవరూ ఊహించలేదు. కాసేపటి క్రితం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ లో చేరికపై వీరిద్దరూ చర్చించారు. చర్చల అనంతరం రేవంత్ నివాసం నుంచి కేకే వెళ్లిపోయారు. కేకే కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి కూడా కాంగ్రెస్ లో చేరబోతున్నారు. పదేళ్ల తర్వాత కేకే తన సొంత గూడు కాంగ్రెస్ లోకి చేరబోతున్నారు. నిన్న ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ కు వెళ్లి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కేకే భేటీ అయిన సంగతి తెలిసిందే. కేకే పార్టీ మారుతుండటంపై కేసీఆర్ సీరియస్ అయినట్టు మీడియాలో వార్తలు వచ్చాయి. పదేళ్లు అధికారాన్ని అనుభవించి ఇప్పుడు పార్టీ మారితే ప్రజలు ఏమనుకుంటారో ఆలోచించారా? అని కేసీఆర్ ప్రశ్నించినట్టు సమాచారం. దేనికీ సమాధానాలు ఇవ్వని కేకే... చివరకు తన కెరీర్ కాంగ్రెస్ లోనే ప్రారంభమయిందని, కాంగ్రెస్ లోనే చచ్చిపోతానని చెప్పి అక్కడి నుంచి వచ్చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి కూడా పార్టీ మారుతున్నట్టు సంకేతాలు అందుతున్నాయి.

## కేటీఆర్ బరితెగించి మాట్లాడుతుండు..

# చర్లపల్లి జైలులో చిప్పకూడు తినాల్సి వస్తది

### ఫోన్ ట్యాపింగ్‌పై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

- ఫోన్లు కొంతమందివి విన్నాం... వింటే ఏమవుతుందని కేటీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం
- అలా మాట్లాడినందుకు కేటీఆర్ ఫలితం అనుభవిస్తారని హెచ్చరిక
- తనను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని ఆగ్రహం




**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారి స్పందించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ఫోన్‌లు విన్నాం... వింటే ఏమవుతుందని కేటీఆర్ అచ్చోసిన ఆంబోతులా మాట్లాడుతున్నారని... కానీ ఏమవుతుంది...? చర్లపల్లిలో చిప్పకూడు తింటాడని హెచ్చరించారు. కేటీఆర్ పచ్చి తాగుబోతులా మాట్లాడుతున్నారని విమర్శించారు. అలా మాట్లాడటానికి సిగ్గుండాలని వ్యాఖ్యానించారు. అందుకు ఫలితం అనుభవిస్తారన్నారు. గద్వాల, అలంపూర్ ప్రాంతాల్లోని బోయల సమస్యలు తనకు తెలుసునన్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కానీ మీరు వారిని... వీరిని చూడవద్దని... పూర్తిగా కాంగ్రెస్ వైపు ఉండాలని కోరారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది అటు... కొంతమంది ఇటు ఉన్నారని... కానీ ఇప్పుడు ప్రభుత్వం వచ్చింది కాబట్టి కాంగ్రెస్ వైపు నిలబడాలని కోరారు. 100 రోజుల్లో ఢిల్లీలో చర్చించుకునే విధంగా సుపరిపాలన అందించామన్నారు. ఈరోజు సచివాలయానికి వెళ్లి సమస్యలు నేరుగా చెప్పుకునే పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. లోక్ సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. తనను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని విమర్శించారు. మహబూబ్ నగర్‌కు బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఏం చేశారు? అని నిలదీశారు. గద్వాలా కాంగ్రెస్ గెలిచే సీటు అని ధీమా వ్యక్తం చేశారు. గద్వాల కోటను కాపాడింది బోయలేనని.. ఇప్పుడు వారు కాంగ్రెస్‌కు అండగా నిలబడాలన్నారు. ఓటు చాలా విలువైనదని.. కాబట్టి అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అందుకే తాను ఢిల్లీ నుంచి వచ్చి బిజీ షెడ్యూల్‌లో కూడా ఓటు వేశానన్నారు. మోదీ పదేళ్లుగా ప్రధానిగా ఉన్నారని... డీకే అరుణ గతంలోనూ ఎంపీగా పోటీ చేసిందని కానీ ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు.

## రైతు బంధుపై చర్చకు సిద్ధం



**సీకే న్యూస్ హైదరాబాద్ :** మా ప్రభుత్వ వంద రోజుల పాలన పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 14కు పైగా స్థానాలకు గెలుచుకుంటుందన్నారు. ఎంపీ ఎన్నికలకు గ్రామ స్థాయి నుంచి సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు.

వివరాలు 2లో..

## ఫోన్‌ట్యాపింగ్ కేసు : రాధాకిషన్ రావుకు 14 రోజుల రిమాండ్



**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదురుకుంటున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జుడిషియల్ రిమాండ్ విధించింది. అనంతరం ఆయనను

వివరాలు 2లో..

# చెత్త అంతా పోయింది

### నేతలు పార్టీ మారడంపై పోచారం శ్రీనివాస్ రెడ్డి ఘాటు వ్యాఖ్య



- పదవులు, వ్యాపారాల కోసం వచ్చినవారే పార్టీ మారుతున్నారని విమర్శ
- మోసకారుల జాబితా రాస్తే తొలి పేరు బీబీ పాటిల్‌దే అన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి
- తొలినుంచి గులాబీ జెండా మోసిన నాయకులే పార్టీలో ఉన్నారని వ్యాఖ్య
- లోక్ సభ ఎన్నికల తర్వాత బండ్లు ఓడలు, ఓడలు బండ్లవుతాయన్న మాజీ స్పీకర్

వివరాలు 2లో..

## అప్పుడే పుట్టిన పిల్లలూ

# ఏఐ అంటారు

- నేటితరం చిన్నారులు చాలా అడ్వాన్స్‌డ్.. డీప్ ఫేక్ వినియోగంపై నియంత్రణ అవసరం
- మళ్లీ అధికారం చేపట్టిన వెంటనే గర్భాశయ క్యాన్సర్ టీకా అభివృద్ధికి నిధులు
- బిల్‌గేట్స్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడంలో భారత్ భేష్: బిల్‌గేట్స్



**సీకే న్యూస్ హైదరాబాద్ :** నేటి ఆధునిక ప్రపంచంలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్ర కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భవిష్యత్తులో అప్పుడే పుట్టిన పిల్లలు కూడా ఏఐ(పసిపిల్లలు ఆయ్ అంటూ ఏడవడం) అని అంటారని పేర్కొన్నారు. నేటితరం పిల్లలు అన్ని విషయాల్లో అడ్వాన్స్‌డ్‌గా ఉంటున్నారని తెలిపారు. డీప్‌ఫేక్ సాంకేతికత వినియోగం విషయంలో కొన్ని నియంత్రణలు తీసుకురావాల్సిన

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ ఓటమి ఖాయం..

# మరో 30 ఏళ్లు జగనే సీఎం

- పవన్ కంటే చిరంజీవే బెటర్ అన్న ముద్రగడ
- పవన్ తన ఇంటికి రావాలన్నా చంద్రబాబు అనుమతి కావాలని ఎద్దేవా
- జగన్ ఆలోచనలు బాగుండబట్టే వైసీపీలో చేరానని వ్యాఖ్య



వివరాలు 2లో..

## టీడీపీ తాజా జాబితాలోనూ

# రఘురామకు నో ప్లేస్!

- ఇవాళ నలుగురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ
- విజయనగరం లోక్ సభ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడుకు అవకాశం
- రఘురామ ఆశలకు తెరపడిన వైనం
- పొత్తులో భాగంగా నరసాపురం లోక్ సభ స్థానం బీజేపీకి కేటాయింపు
- ఇప్పటికే తన అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ



వివరాలు 2లో..

# రాజకీయ అవకాశవాదులు... పవర్ బ్రోకర్లు... కాళ్లు మొక్కినా ఇక రానివ్వం

పార్టీ వీడుతున్న వారిపై బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొంతమంది రాజకీయ అవకాశవాదులు.. పవర్ బ్రోకర్లు ఈరోజు పార్టీని విడిచి వెళుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన పార్టీ పెట్టినప్పుడు కూడా పదిమంది మాత్రమే ఉన్నారని... ఆ సమయంలో తెలంగాణ వచ్చేది లేదు.. సచ్చేది లేదని వెటకారం చేశారని... కానీ కేసీఆర్ కొట్లాడి తెలంగాణ తెచ్చారన్నారు. ఉద్యమం సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ రాత్రికి రాత్రి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి తీసుకువెళ్లిందని ఆరోపించారు. నాయకులను కొంటున్నారని.. కానీ కార్యకర్తలను, తెలంగాణ ప్రజలను వారు కొనలేరని వ్యాఖ్యానించారు. శుక్రవారం దుబ్బాకలో నిర్వహించిన సభలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ నుంచి వెళ్లేవారు మధ్యలో వచ్చిన వారేనని మండిపడ్డారు. వారంతా పవర్ బ్రోకర్లు అని ఆరోపించారు. కార్యకర్తలు, ఉద్యమకారులు పార్టీని విడిచి వెళ్లడం లేదన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని అవకాశాలు తీసుకొని ఇప్పుడు వెళ్తున్నారని ధ్వజమెత్తారు. వాళ్లు కాళ్లు మొక్కినా మళ్లీ పార్టీలోకి రానిచ్చేది లేదని స్పష్టం చేశారు. కష్టకాలంలో ఉన్న పార్టీని వదిలి వెళ్లడమంటే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే అన్నారు. ఇది శిశిర రుతువు... ఆకులు రాలే కాలం... ఇప్పుడు పార్టీని వీడి వెళ్లేవారు కూడా చెత్తకుప్పలో కలిసి పోతారన్నారు. ఆకులు రాలిపోయాక కొత్త చిగురు వచ్చినట్లు... పార్టీ పుంజుకుంటుందని జోస్యం చెప్పారు. తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటుందన్నారు.

### దుబ్బాక గడ్డ బీఆర్ఎస్ అడ్డా

దుబ్బాక గడ్డ బీఆర్ఎస్ అడ్డా... దుబ్బాక గడ్డ ఉద్యమకారుల గడ్డ అన్నారాయన. ఉద్యమం సమయంలో కరీంనగర్ లోక్ సభ స్థానం నుంచి కేసీఆర్ పోటీ చేసిన సమయంలో అక్కడి నాయకులను కాంగ్రెస్ కొనుగోలు చేసిందని... కానీ ప్రజలు మాత్రం కేసీఆర్‌నే గెలిపించారన్నారు. ఇప్పుడు కూడా బీఆర్ఎస్ నాయకులను కొని గెలుస్తామనుకుంటున్నారని... హామీల విషయంలో మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ఫేక్ వార్తలు రాయించుకుంటోందని విమర్శించారు. వెంకట్రామిరెడ్డి డబ్బులు సంపాదించడానికి రాజకీయాల్లోకి రాలేదని... ప్రజలకు సేవ చేసేందుకు వచ్చారన్నారు. కేసీఆర్ సహకారంతో సిద్దిపేటను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘనత వెంకట్రామిరెడ్డిది అని కొనియాడారు. రేపు ఎంపీగా గెలిపిస్తే ఢిల్లీలో తెలంగాణ ప్రజల తరఫున గళం విప్పుతారన్నారు. రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం గెలవాలన్నా... మన వీధిలో... మన గ్రామంలో బీఆర్ఎస్‌కు అధిక మెజార్టీ రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తాము వెంకట్రామిరెడ్డి అనుకొని కష్టపడాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ దొందు దొందే అన్నారు. తెలంగాణను మోసం చేశాయన్నారు. తెలంగాణ హక్కులు కాపాడుకోవాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

# చెత్త అంతా పోయింది

పలువురు ముఖ్య నేతలు పార్టీని వీడి ఇతర పార్టీలలో చేరడంపై మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కొంతమంది వెళ్లడంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి చెత్త అంతా పోయిందని వ్యాఖ్యానించారు. గట్టి వాళ్లు మాత్రమే పార్టీలో మిగిలారన్నారు. పదవులు, వ్యాపారాల కోసం వచ్చినవారే పార్టీ మారుతున్నారని విమర్శించారు. మోసకారుల జాబితా రాస్తే తొలిపేరు బీబీ పాటిల్‌దే అన్నారు. తొలినుంచి గులాబీ జెండా మోసిన నాయకులే పార్టీలో ఉన్నారన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత బండ్లు ఓడలు, ఓడలు బండ్లవుతాయన్నారు. ఎవరు పార్టీని వీడినా వచ్చే నష్టం ఏమీ లేదన్నారు.

శుక్రవారం సిద్దిపేట జిల్లా ఆందోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్నాయని... బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన 100 పథకాల గురించి చెబుతామని... కానీ బీజేపీ అమలు చేసిన ఒక్క పథకం గురించి చెప్పగలరా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదని ఆరోపించారు.

# అప్పుడే పుట్టిన పిల్లలూ ఏఐ అంటారు

- మొదటి పేజి తరువాయి

అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేంద్రంలో తమ ప్రభుత్వం తిరిగి ఏర్పాటైన వెంటనే గర్భాశయ క్యాన్సర్ నివారణకు అవసరమైన అధ్యయనానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్, ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సమావేశమయ్యారు. ప్రధాని నివాసంలో జరిగిన ఈ భేటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), భవిష్యత్ టెక్నాలజీ, మహిళా సాధికారత తదితర అంశాలపై చర్చించారు. వివిధ రంగాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించే విషయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో భారత్ అనుసరిస్తున్న తీరును బిల్‌గేట్స్ ఈ సందర్భంగా ప్రశంసించారు. సాంకేతికతను ప్రజలకు చేరువచెయ్యడంలోనూ భారత్ తీరు అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఏఐ గురించి మోదీ మాట్లాడుతూ.. దేశంలో చాలామంది అమ్మను ఆయ్(ఏఐ)ని పలుకుతారని, నేటి పరిస్థితులను చూస్తే పిల్లలు పుట్టిన వెంటనే ఏఐ(కృతిమ మేధ) అనేలా ఉన్నారని అన్నారు. ఏఐ గొప్ప సాంకేతిక పరిజ్ఞానమని పేర్కొన్న మోదీ.. ఆ సాంకేతికత వల్లే జీ20 సదస్సులో తన ప్రసంగం అనేక భాషల్లోకి సులువుగా అనువాదమైందని తెలిపారు. అదే సందర్భంగా డీప్ ఫేక్ టెక్నాలజీ వాడకంపై ప్రపంచం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్ ఫేక్‌ను ఎవరైనా స్వేచ్ఛగా వాడే వీలు ఉందన్నారు. డీప్ ఫేక్ కంటెంట్‌ను ఏఐ సృష్టిస్తున్న నేపథ్యంలో ఈ సాంకేతికత వినియోగం అంశంలో కొన్ని నియంత్రణలు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. ఏఐను ప్రజలు ఓ సాధనంగా చూడాలని, ఆ సాంకేతికత వల్ల తప్పుదోవ పట్టకూడదని సూచన చేశారు. సాంకేతిక పరిజ్ఞానం దేశంలో అందరికీ అందుబాటులో ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడంతోపాటు తగిన శిక్షణ ఇప్పించడం ద్వారా మహిళా సాధికారికత సాధించడం తన లక్ష్యమని ప్రధాని తెలిపారు. టెక్నాలజీ వినియోగంతో వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చామని చెప్పారు. కొవిడ్ సమయంలో కొవిన్ యాప్ ద్వారా వ్యాక్సినేషన్ ప్రక్రియను సులభతరం చేశామన్నారు. విద్యారంగంలో సాంకేతికత వినియోగాన్ని పెంచామని తెలిపారు. ఇక, వచ్చే ఎన్నికల తర్వాత కేంద్రంలో తమ ప్రభుత్వం తిరిగి ఏర్పాటైన వెంటనే గర్భాశయ క్యాన్సర్ అధ్యయనంపై దృష్టి పెడతామని, టీకా అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని మోదీ ఈ సందర్భంగా ప్రకటించారు.

### సమతామూర్తిని దర్శిస్తా

తమ స్వచ్ఛంద సంస్థ మహిళా సాధికారికత కోసం విశేష కృషి చేస్తుందని బిల్‌గేట్స్ తెలిపారు. హైదరాబాద్‌లోని సమతామూర్తి విగ్రహాన్ని త్వరలో సందర్శిస్తానని, ఆ సందర్భంలో కొన్ని మహిళా సంఘాలతో భేటీ అవ్వాలనుకుంటున్నానని బిల్‌గేట్స్ ప్రధాని మోదీతో చెప్పారు.

# కేశవరావు, కడియం శ్రీహరిలపై దాసోజు శ్రవణ్ తీవ్ర ఆగ్రహం

- అధికారంలో ఉన్నప్పుడు పదవులన్నీ అనుభవించి... పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్లడం ఏమిటి? అని ప్రశ్న
- ఏమాత్రం ఇంగితం ఉన్నా పార్టీ ఇచ్చిన పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్
- ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేస్తే అనర్హత పడుతుందని హెచ్చరిక



కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్, చేరాలని నిర్ణయించుకున్న కె.కేశవరావు, కడియం శ్రీహరిలపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదవులన్నీ అనుభవించి... పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్లడం ఏమిటి? అని ప్రశ్నించారు. ఏమాత్రం ఇంగితం ఉన్నా పార్టీ ఇచ్చిన పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేశారు. పార్టీని వీడుతున్న వారికి ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బుగ్గ కార్లలో తిరిగి పదేళ్లు అధికారంతో వచ్చిన హోదాను, డబ్బును, అధికారాన్ని వాడుకొని పార్టీ మారుతారా? అని ప్రశ్నించారు. దానం నాగేందర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీగా ఎలా పోటీ చేస్తున్నారు? అని ప్రశ్నించారు. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేస్తే అనర్హత వేటు పడుతుందన్నారు. ఒకేసారి రెండు పడవల మీద ప్రయాణం ఎలా కుదురుతుందో చెప్పాలన్నారు. అలాంటి వారు మునిగిపోక తప్పదన్నారు. కేసీఆర్ తనకు దేవుడిలాంటి వాడని దానం నాగేందర్ అన్నారని... అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు తిట్టారన్నారు. ఎవరైనా దేవుడి వద్ద ఉంటారా? తిట్టిన వారి వద్దకు వెళతారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌లోకి వచ్చారని... బీఆర్ఎస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మళ్లీ కాంగ్రెస్‌లోకి వెళుతున్నారన్నారు. కొందరు ఆత్మగౌరవం అంటున్నారని... పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లు అది గుర్తుకు రాలేదా? అని నిలదీశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

- మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి నివాసంలో కలిసిన బీఆర్ఎస్ నేత
- రేవంత్ రెడ్డిని కలిసిన నిజామాబాద్ లోక్ సభ అభ్యర్థి జీవన్ రెడ్డి
- సీఎంతో ఆదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఖానాపూర్ ఎమ్మెల్యే సమావేశం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు బీఆర్ఎస్ నేతలు కలిశారు. శుక్రవారం సీఎం నివాసంలో బీఆర్ఎస్ నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి కలిశారు. వీరు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిశారు. ఇటీవల పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇలాంటి సమయంలో ముఖ్య నేతలు... ముఖ్యమంత్రితో కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### ముఖ్యమంత్రిని కలిసిన లోక్ సభ అభ్యర్థులు



సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థులు ఆయన నివాసంలో కలిశారు. నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి సీఎంతో పాటు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని కలిశారు. ఆదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మర్యాదపూర్వకంగా కలిశారు.

# టీడీపీ తాజా జాబితాలోనూ రఘురామకు నో ప్లేస్!

నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసినప్పటికీ, ఏ పార్టీలోనూ చేరకుండా ఉన్న ఆయన మూడు పార్టీల కూటమిలో ఏదో ఒక పార్టీ ఎంపీగా అవకాశం ఇస్తుందని ఆశించారు. కానీ, ఇవాళ టీడీపీ విడుదల చేసిన తుది జాబితాతో ఆయన ఆశలకు తెరపడింది. ఈసారి ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తున్న టీడీపీ మార్చి 22న విడుదల చేసిన జాబితాలో 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నేడు విడుదల చేసిన జాబితాలో మిగిలిన నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. నరసాపురం టికెట్ ను పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయించగా, బీజేపీ నరసాపురం లోక్ సభ అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాసవర్మను ప్రకటించింది. దాంతో, రఘురామ కనీసం విజయనగరం లోక్ సభ స్థానం నుంచి టీడీపీ అయినా అవకాశం ఇస్తుందేమోనని వేచి చూశారు. ఇవాళ టీడీపీ విడుదల చేసిన జాబితాలో విజయనగరం లోక్ సభ స్థానం అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు పేరు ప్రకటించారు. ఇప్పటికే రఘురామ నరసాపురం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని దాదాపుగా నిశ్చయించుకున్నారు. సిట్టింగ్ ఎంపీగా తనకు ఆ హక్కు ఉంటుందని ఆయన చెబుతున్నారు. ఒకవేళ మూడు పార్టీల కూటమిలో ఏ పార్టీ అయినా ఎమ్మెల్యే అభ్యర్థుల మార్పులు చేర్పులు జరిపి రఘురామకు టికెట్ ఇచ్చే అవకాశాలను కూడా కొట్టిపారేయలేం.

# ఫోన్‌ట్యాపింగ్ కేసు : రాధాకిషన్ రావుకు 14 రోజుల రిమాండ్

- మొదటి పేజి తరువాయి

చంచల్ గూడ జైలుకు తరలించారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా, ఉద్యోగ విరమణ అనంతరం అక్కడే ఓఎస్డీగా సుదీర్ఘకాలం పనిచేసిన రాధాకిషన్‌రావును పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను ఏప్రిల్ 2 వరకు ఐదు రోజుల పోలీసు కస్టడీకి తీసుకున్నారు. మరోవైపు అధికారికంగా పోలీసులు ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు చేశారు. టెలిగ్రాఫ్ యాక్ట్‌ని జత చేస్తూ నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు. దేశంలో అతి తక్కువ కేసుల్లోనే ఈ యాక్ట్‌ని ప్రయోగించారు. ఇప్పటి వరకు అధికార దుర్వినియోగం, ప్రభుత్వానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని ధ్వంసం చేసిన కేసుల్లోనే నిందితులు ప్రణీత్, తిరుపతన్న, భుజంగరావును విచారించారు.

# జగన్.. తొలుత మీ చెల్లెళ్లకు సమాధానం చెప్పు

బాబాయి హత్యను గుండెపోటుగా మార్చాలనుకుంటే అది కాస్తా గొడ్డలిపోటుగా బయటపడిందని టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమ ఆరోపించారు. తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ఐదేళ్లుగా కేసును నీరుగార్చారని, నిందితుల అరెస్టును సైతం వ్యవస్థలను ఉపయోగించి అడ్డుకున్నారని ఆరోపించారు. బాబాయిని చంపిందెవరో దేవుడికే కాకుండా ప్రజలకు కూడా తెలుసని, జగన్ పాలనలో న్యాయం జరగదని స్పష్టం చేశారు. నిందితులను పక్కనపెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని, హంతకులకు, జగన్‌కు ఓట్లు వేయవద్దంటున్న చెల్లెళ్లకు జగన్ సమాధానం చెప్పాలని ఉమ నిలదీస్తూ.. వైఎస్ జగన్‌కు వివేకా కుమార్తె డాక్టర్ సునీత సంధించిన ప్రశ్నల వీడియోను ఎక్స్‌లో పంచుకున్నారు.

# పవన్ కల్యాణ్ ఓటమి ఖాయం.. మరో 30 ఏళ్లు జగనే సీఎం

:జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎన్నికలంటే సినిమాలు కాదని... ఆవేశంగా ప్రసంగాలు చేసినంత మాత్రాన ఓట్లు పడవని అన్నారు. రాజకీయాల్లో వపన్ కంటే చిరంజీవే బెటర్ అని చెప్పారు. పవన్ జైలుకెళ్లి చంద్రబాబును కలిసిన తర్వాతే ఆయన గ్రాఫ్ పెరిగిందని తాను చెప్పానని... దీంతో చంద్రబాబు తనపై కోపం పెంచుకున్నారని అన్నారు. పవన్ తన ఇంటికి రావాలన్నా చంద్రబాబు అనుమతి కావాలని చెప్పారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, ఏపీకి ప్రత్యేకహోదా తదితర అంశాలపై బీజేపీలో చేరేందుకు తాను సిద్ధమని ఆ పార్టీ నేతలకు తాను చెప్పానని.. అయితే వారి నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో తాను వైసీపీలో చేరానని తెలిపారు. జగన్ ఆలోచనలు బాగుండబట్టే తాను వైసీపీలో చేరానని చెప్పారు. బలమైన అభ్యర్థులకే జగన్ టికెట్లు ఇచ్చారని తెలిపారు. మరో 30 ఏళ్లు జగనే అధికారంలో ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఇకపై కాపు రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి ఉద్యమాలు చేయబోనని స్పష్టం చేశారు.

# రైతు బంధుపై చర్చకు సిద్ధం

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు భట్టీ విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. రైతు బంధుపై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతుబంధు ఇచ్చామని చెప్పారు భట్టి. మొత్తం 60 లక్షల మంది రైతులకు రైంతు బంధు అందిందని... మిగతా 5 లక్షల మందికి కూడా రైతు బంధు ఇస్తామని ఆయన తెలిపారు. రైతు బందుపై చర్చించేందుకు తాము సిద్ధమన్నారు. రైతులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా జూన్ వరకు రైతు బంధు వేసిందని... అబద్దాలతో బీఆర్ఎస్ నేతలు రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తమ్ముడు రాజగోపాల్ రెడ్డితో విభేదాల అంశంపై మంత్రి కోమటిరెడ్డి ఏమన్నారంటే...!

- తమ అన్నదమ్ముల మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ
- తాను లేదా తన సోదరుడు లోక్ సభ టిక్కెట్ అడగలేదని వెల్లడి
- కాంగ్రెస్ పార్టీతో 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న కోమటిరెడ్డి
- కేసీఆర్ అవినీతిని బయటకు తీయడానికి 20 ఏళ్లు పట్టేలా ఉందని వ్యాఖ్య
- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ అన్న మంత్రి

తమ అన్నదమ్ముల మధ్య ఎలాంటి విభేదాలు లేవని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో ఆయనకు విభేదాలు వచ్చినట్లుగా ఇటీవల ప్రచారం జరిగింది. దీనిపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా పైవిధంగా ఆయన స్పందించారు. తాను లేదా తన సోదరుడు లోక్ సభ టిక్కెట్ అడగలేదని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతో 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. ప్రతిమా శ్రీనివాసరావుకు కేసీఆర్ రూ.20వేల కోట్లు ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ అవినీతిని బయటకు తీయడానికి తమకు 20 ఏళ్లు పట్టేలా ఉందని వ్యాఖ్యానించారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉందన్నారు. బీఆర్ఎస్ ఎక్కడా పోటీలో లేదన్నారు.

# చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ప్రతినిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలి

- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్



**మార్చ్ 28 సీ కె న్యూస్ బాపట్ల:** చెక్ పోస్ట్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతినిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశించారు. మార్చి 28 న గురువారం జిల్లా ఎస్పీ చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడినారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, అక్రమ మద్యం, ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి అవకాశం ఉన్న వస్తువుల తరలింపును అడ్డుకునేందుకు బాపట్ల జిల్లాలో ప్రస్తుతం మొత్తం 12 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఇతర జిల్లాల సరిహద్దులలో 9 చెక్ పోస్ట్ లు, జిల్లాలో అంతర్గతంగా ప్రధానమైన ప్రదేశాలలో మరో 3 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. చెక్ పోస్ట్ ల యందు రోజువారి మూడు షిఫ్టులలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ 24 గంటలు అప్రమత్తంగా వుండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీరు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకుంటారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహనాల తనిఖీల సమయంలో చెక్ పోస్ట్ పోలీసులకు సహకరించాలని తెలిపారు. జిల్లాలోకి ఎలాంటి అక్రమ మద్యం, నగదు, ప్రలోభాలకు గురిచేసే వస్తువుల రవాణా జరగకుండా అడ్డుకట్ట వేయటమే లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనకి చేయాలన్నారు. ఆర్టీసీ బస్సులు ,ప్రభుత్వ వాహనాలపై ఎలాంటి అనుమానం కలిగిన తక్షణమే తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా 50 వేలకు మించి ఎక్కువ నగదును తరలిస్తుంటే వాటిని సీజ్ చెయ్యాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో పోలీసు అధికారులు, సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రధాన రహదారులు, కూడళ్ల ద్వారా వెళ్తున్న బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, అక్రమ మద్యం, ప్రజలను ప్రలోభపెట్టె వస్తువులను సీజ్ చేస్తున్నాట్లు చెప్పారు.

# ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలి

- వ్య.కా.సం.నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 29:** ఉపాధి కూలీలకు రోజుకు 600 వేతనం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఆయన మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్యతో కలిసి మఠంపల్లి మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటన ఇస్తు
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని( బి కే యంయు) అనుబంధ సంఘమైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించామని కానీ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అనగా ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 28రూపాయలు మాత్రమే పెంచి ఉపాధి కూలీల వేతనాన్ని 300 రూపాయలు చేశారని ఇది అత్యంత బాధాకరమైన అంశం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు 300 రూపాయల కూలీ నిర్ణయించడం అశాస్త్రీయమని కచ్చితంగా రోజుకు ఆరు వందల రూపాయలు ఇవ్వాలని రద్దు చేసిన వేసవి అలవెన్సు ను పునరుద్ధరించాలని 40 డిగ్రీల ఎండలు ఉన్నందున పని ప్రదేశంలో ఓ ఆర్ ఎస్ మరియు మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అలాగే క్యూబిక్ మీటర్ రేటును 400 పెంచాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు గ్యాస్ ధర కేవలం 450 రూపాయలు ఉండేదని కానీ నేడది 1200 రూపాయలకు పెరిగిందని అంటే మూడు రెట్లు పెరిగిపోయిందని కానీ ఉపాధి కూలీలకు ఇచ్చే వేతనం ఎందుకు మూడు రెట్లు కావడం లేదని ఆయన ప్రశ్నించారు
నేడు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతాంగ మరియు వ్యవసాయ కూలీల గ్రామీణ పట్టణ కార్మికుల వ్యతిరేక ప్రభుత్వం అని అయినా మూడోసారి మేమే అధికారంలోకి వస్తామని విర్రవీగుతున్నారని ఎందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఓటు వేయాలి అని....అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో విదేశాల్లో ఉన్న లక్ష కోట్లు వెలికి చేస్తామని చెప్పి మాట తప్పినందుకు ఓటు వేయాలా అని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసినందుకు ఓటు వేయలా అని, వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కార్పొరేట్ శక్తులతో తో చేతులు కలిపి మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతాంగం నడ్డి విరిచేందుకు ప్రయత్నించగా తిరగబడ్డ రైతులపై దాష్టికం తో సుమారు 1000 మంది రైతులను పొట్టన పెట్టుకున్నందుకు బిజెపికి ఓటు వేయాలా అని ఆయన ప్రశ్నించారు
కాబట్టి చైతన్యానికి మారుపేరైన తెలంగాణ ఓటర్లు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి దాని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**సి.కే.న్యూస్** తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం నిండలి గ్రామం లో జాన్ లూథరన్ చర్చ్ నందు గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి గుడ్ ఫ్రైడే రోజున పాస్టర్ రెవరెండ్ జి రవికుమార్ గొప్ప శుక్రవారం అని ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను బోధించి వాటి అర్థాలను చెప్పి గొప్ప శుక్రవారం రోజు శిలువ వేసి మరణం నొందిన ఏసుక్రీస్తు గొప్పతనం వివరించారు ఈ కార్యక్రమం గొట్టికాడ ప్యారిస్ నిండలి గ్రామం ( %బా ూా ా జ%) లూథరన్ చర్చి నందు జరిగింది ఈ కార్యక్రమంలో దైవజనులు పాస్టర్ రెవరెండ్ జి రవికుమార్ నిండలి సంఘ కాపరి చైర్మన్ మార్టిన్ ట్రెజరర్ ప్రభాకర్ సెక్రటరీ మరియు డెల్గేట్ డేవిడ్ రాజ్ డెల్గేట్ సామ్ సోను ఏవాంజెలిస్ట్ రత్నయ్య పాల్గొన్నారు

# లైసెన్సులు కలిగిన ఆయుధాలను తక్షణమే డిపాజిట్ చేయించాలి

- ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఐఏఎస్
- లైసెన్సు లేని ఆయుధాల కట్టడికి ప్రత్యేక చర్యలు:
- ప్రకాశం జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర్ రెడ్డి ఐపీఎస్

**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి:** జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున లైసెన్సులు కలిగిన ఆయుధాలను తిరిగి డిపాజిట్ చేయించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. కొత్తగా ఎలాంటి లైసెన్సులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లైసెన్సుడ్ ఆయుధాల డిపాజిట్, లైసెన్సు లేని ఆయుధాలు, ఇతర పేలుడు పదార్థాల స్వాధీనం, వాటి రవాణాను అడ్డుకోవడం, తదితర అంశాలపై జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర్ రెడ్డి ఐపీఎస్, ఏ.ఎస్.పి .కె. నాగేశ్వరరావు, డిఆర్ఓ ఆర్.శ్రీలత, జిల్లా జైలు సూపరింటెండెంట్ వరుణా రెడ్డి మరియు ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ చాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.
వ్యక్తిగత లైసెన్స్ ఆయుధాలను అందరూ తిరిగి డిపాజిట్ చేసేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లైసెన్సుల జారీ, ఆయుధాల రకాలకు సంబంధించిన వివరాలతో కూడిన రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ అధికారుల మధ్య కామన్ డేటా ఉండాలని ఆయన సూచించారు. లైసెన్సుదారులు చనిపోతే వారి వద్ద ఉన్న ఆయుధాల స్థితిగతులు, రాజకీయ నేపథ్యమున్న ఖైదీలు జైలులో నుంచి ప్రతివారం కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కాల్ డేటా వివరాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శాంతియుత ఎన్నికల నిర్వహణ పైన ఇలాంటి ఖైదీలు ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు.
దీనిపై ఎస్పీ స్పందిస్తూ లైసెన్స్ దారులు తమ ఆయుధాలను డిపాజిట్ చేసేలా ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి లైసెన్స్ ఆయుధం పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు చెప్పారు. గుర్తింపు లేని ఆయుధాల కట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, ఇలాంటివి రవాణా జరగకుండా నిఘా పెట్టామని తెలిపారు. జైలులోని ఖైదీల నేర చరిత్ర, రాజకీయ నేపథ్య వివరాలను కూడా సంబంధిత అధికారుల ద్వారా తీసుకుని అలాంటి ఖైదీల అనుచరుల కదలికలను గమనిస్తున్నామన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పర్యవేక్షిస్తున్నట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడీ వివరించారు.





# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము తూర్పుకనుపూరు గ్రామం,చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా.




జాతర మహోత్సవ ఆహ్వానము...
తేది 2-4-2024 నుండి 5-4-2024 వరకు
జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగును.
తేది 2-4-2024 మంగళవారం
జాతర ప్రారంభం,
శ్రీ పోలేరమ్మ వారి నిలపు
సా 6:00 గం॥లకు
శ్రీ అమ్మవారికి అర్ధ రథంపై
సింహవాహన సేవ
తేది 3-4-2024 బుధవారం
యార,శ్రీ గురునాథస్వామి
శ్రీ అంకమ్మ వార్ల ఉత్సవము,
గొల్లల వేడుకలు.
తేది 4-4-2024 గురువారం
శ్రీ గురునాథస్వామి ఉత్సవము.
తేది 5-4-2024 శుక్రవారం
శ్రీ పోలేరమ్మను వెళ్ళనంపు ఉత్సవము.
కావున భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించి తరించవలసినదిగా ప్రార్థన.
ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమములు కలవు.
జంతు బలులు నిషేధించమైనది.
శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము తూర్పుకనుపూరు గ్రామం,చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా

# కొల్లూర్ లో అంబేద్కర్ విగ్రహం శంకుస్థాపన



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 29:** ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డా!! బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ధార జోగాయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకి కృషి చేయాలని కోరారు. ఆయనని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని అన్నారు. అంబేద్కర్ విగ్రహ దాతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కొరుకుప్పల కిష్టయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపిరెడ్డి,అయిలి కృష్ణ, శ్రీపాల్ రెడ్డి, ఓదయ్య, సుధాకర్ మధు వినయ్ రామకృష్ణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కమిటీలకు అభినందనలు..

- సమస్యల సాధనకు ఐక్యంగా కృషి చేయాలి.
- మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షులు పిలుపు

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 29:** ఈనెల 28న కొత్తగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు కమిటీలకు అభినందనలు తెలియజేస్తూ కోర్టులలో పేరుకుపోయిన సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు..భువనగిరి అధ్యక్ష కార్యదర్శులు బబ్బూరి హరినాథ్,ప్రధాన కార్యదర్శి కుక్కదువు కృష్ణ,రామన్నపేట అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ మజీద్,కెమా రామదాసు,ఆలేరు అధ్యక్షుడు జూకంటి రవీందర్,చౌటుప్పల్ అధ్యక్ష కార్యదర్శులు ఉడుగు శ్రీనివాస్,రాపోలు వేణు మరియు అన్ని బార్ అసోసియేషన్స్ ఆఫీస్ బేరర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కమిటీ శుభాభివందనాలు తెలియజేశారు. జిల్లాలోని వివిధ కోర్టు సముదాయాలకు సొంతభవనాలు,కోర్టులలో సరియైన సిబ్బంది లేక,ఉన్న కోర్టులలో మౌలిక సదుపాయాలు న్యాయవాదుల విశ్రాంతి గదులు,మంచినీరు, మరుగుదొడ్లు, లేక క్లైంటు మరియు లాయర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను పై స్థాయి జడ్జిల దృష్టికి తీసుకుపోయి సమస్యల సాధనకు కృషి చేయాలని జిల్లాలో పెరుగుతున్న క్రైమ్ రేటు ను తగ్గించేందుకు బార్ మరియు బెంచ్ సమన్వయంతో కృషి చేయాలని అన్ని కమిటీలు ఐక్యంగా ముందుకు పోయి విజయాలు సాధించాలని ఆయన కోరారు..




# ప్రాంతీయ బేధం లేకుండా పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**సి.కే.న్యూస్ మంథని ఇంచార్జ్ ( జ్యోతికుమార్ కన్నూరి) మార్చి 29:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మొగుళ్ళపల్లి మండలం ఓల్డ్ ఇప్పేట్ గ్రామానికి చెందిన బొచ్చు రఘు అనే నిరుపేద కూలి కిడ్నీకి సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు ఐటి మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి రత్నాపూర్ ఎస్సీ సెల్ యూత్ నాయకులు బెజ్జాల లక్ష్మణ్ తెలుపగా వెంటనే %జవీ=ఖీ%ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల%ూాజ%మంజూరు చేయించి ఈ రోజు వారికి హైదరాబాద్ లోని నీమ్స్ ఆసుపత్రిలో అందచేయడం జరిగింది. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎలాంటి ప్రాంతీయ బేధం లేకుండా ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం పనిచేసే దుద్దిల్ల శ్రీధర్ బాబు రెండు లక్షల రూపాయలు మంజూరు చేపించి తమకు అండగా నిలిచినందుకుగాను మంత్రికి రఘు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# నేడే గుడ్ ఫ్రైడే

- మానవాళి పాపాలకు జీసస్ శిలువపై ప్రాణాలను వదిలాడు
- ఫాదర్ మార్టిన్ పసల



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 29:** మఠంపల్లి మండల కేంద్రంలోని శుభవార్త దేవాలయంలో నేడు గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ యొక్క గుడ్ ఫ్రైడే ను ఉద్దేశించి ఫాదర్ మార్టిన్ పసల మాట్లాడుతూ క్రైస్తవులందరూ గుడ్ ఫ్రైడే ను ఎంతో పవిత్రమైన రోజుగా పరిగనిస్తారని ఏసుక్రీస్తును సిలువ వేసిన ఈ రోజున గుర్తు చేసుకుంటూ మానవాళి పాపాలకు జీసస్ శిలువపై ప్రాణాలను వదిలారని అందుకు ఏసుక్రీస్తు జ్ఞాపకార్థం ఈరోజును పవిత్ర శుక్రవారం లేదా బ్లాక్ ఫ్రైడే అని పిలుస్తారని సిలువ వేయబడిన మూడు రోజుల తర్వాత యేసు పునరుద్ధానాన్ని ఆదివారం రోజు ఈస్టర్ గా పరిగణిస్తారని ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవుని తలచుకుంటూ జీసస్ ప్రార్థనలో గడుపుతారని ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రార్థన చేస్తూనే ఉంటారని ప్రవచనాలు ప్రార్థనలు ధ్యానం వంటివి జరుగుతూనే ఉంటాయని యేసు మరణానికి త్యాగానికి గుర్తుగా సంతాపాన్ని తెలియజేయడానికి దీన్ని నిర్వహించుకుంటారని అన్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు గారి సమక్షంలో పలువురు వైసీపీ పార్టీ నాయకులు బిజెపి లో చేరడం జరిగింది..,



**సికె న్యూస్ :** తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం %చీణూ% ప్రభుత్వం హయాంలో అన్ని రంగాల అభివృద్ధి చేస్తామని, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం %చీణూ% కూటమి బిజెపి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు గారు తెలిపారు..,
తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని వరప్రసాద్ రావు గారి నివాసంలో చిల్లకూరు మండల పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు మరియు పట్టణం మరియు రూరల్ మండలం చెన్నూరు గ్రామంలోని మధిర సునీల్ కుమార్ వారి వర్గం తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ రావు గారి సమక్షంలో బిజెపిలో చేరారు...బిజెపి కండువాలు వేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు..,
ఈ సందర్భంగా వరప్రసాద్ రావు గారు మాట్లాడుతూ... నరేంద్రమోడీ గారి పాలనలో గత 75 ఏళ్లలో లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు..,
బీజేపీ మైనారిటీలకు వ్యతిరేకం కాదని ఆదరించాలని కోరారు..,
కోట మండల పరిధిలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన లెదర్ ఇండస్ట్రీ పార్క్ ప్రారంభమయ్యే విధంగా కృషి చేస్తానని... ఈ లెదర్ ఇండస్ట్రీ పార్కు ద్వారా సుమారు 15 వేల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు..,
నరేంద్రమోడీ నాయకత్వంలో %చీణూ% ప్రభుత్వం అధికారంలో దేశంలో ఉండడం వలన ప్రపంచంలో మన దేశ కీర్తి ప్రతిష్టలు పెరుగుతున్నాయని వివరించారు..,
రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి అయినటువంటి తనను గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..,

# నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై చీటింగ్ కేసులు నమోదు. - డిఎస్పీ రెహమాన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను సీజ్ చేసి అట్టి వాహనదారుల పై చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈరోజు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. కొత్తగూడెం వన్టౌన్, టూటౌన్ మరియు ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ఈ రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన ఇద్దరిపై, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురి పై చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లకు పాల్పడే నేరస్తులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారని,అట్టి నేరాల నియంత్రణ,చేధన కొరకు ఈ విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. కొత్తగూడెం పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో నెంబర్ ప్లేట్లు లేకుండా గానీ,నెంబర్ ప్లేట్లు టాంపర్ చేసి గానీ ఎవరైనా పట్టుబడితే



వారిపై చీటింగ్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.నేరాల నియంత్రణకు పోలీసు వారు చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్,ట్రాఫిక్ ఎస్సైలు నరేష్, మదార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జే వి ఆర్ నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకున్న ప్రహల్లాద.



**సికి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**జే వి ఆర్ ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్గా నూతనంగా చార్జి తీసుకున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద డీజీఎం ని శుక్రవారం మైనింగ్ స్టాప్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినరు. ఈ సందర్భంగా మైనింగ్ స్టాప్ మాట్లాడుతూ నూతనంగా చార్జి తీసుకున్నందుకు ప్రాజెక్ట్ ఆఫీసర్ కి శు భాకాంక్షలు తెలిపి రక్షణతో కూడిన ఉత్పత్తిని తీసుకువస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం శుక్రవారం నందు 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేసి,స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిమ్మిడీ.రాంబాబు, మల్లూరి మోహన్, రాచర్ల మోహన్ రావు, చంద్రశేఖర్, ఉండవల్లి శ్రీకాంత్,
చల్లగుళ్ల అప్పారావు, గుత్తా వెంకటేశ్వరరావు ,దారా ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు: తెలిపిన .బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్



**చేగుంట. మార్చ్ 29బీ ( సీ కే న్యూస్ )** మెదక్ జిల్లా" కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్
చేగుంట:మార్చి 29
ఈరోజు శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా చేగుంట మండల ప్రజలకు చందాయిపేట గ్రామ ప్రజలకు స్థానిక సర్పంచ్ తాజా మాజీ బుడ్డ స్వర్ణలత-భాగ్యరాజ్ క్రిస్టియన్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.
యేసుక్రీస్తు త్యాగాన్ని, ధైర్యాన్ని గుర్తు చేసుకు న్నారు. శాంతి, కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు.
క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదర సోదరీమణులందరూ ఘనంగా జరుపుకోవాలని తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత-భాగ్యరాజ్ పేర్కొన్నారు.

## భూక్య వారి వివాహ వేడుకలో పాల్గొన్న దనసరి సూర్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 29,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం చవిటిగూడెం గ్రామంలో భూక్య భగవాన్-లక్ష్మి దంపతుల కుమారుడు చి" భూక్య ప్రసాద్- చి"ల"సౌ వరలక్ష్మి వివాహ వేడుకలో మహబూబాద్ పార్లమెంట్ యువజన ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వస్త్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత,అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ బేతం రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు, బచ్చు వెంకటరమణ, తూము రాఘవులు, చెంచల రాము, ఎస్.కె మోషన్, మాదాస్ సంపత్, ఆటో నరసింహారావు, గొడ్ల నాగేశ్వరరావు, మల్లెం తరుణ్, భూక్య సాయి, చందా వర ప్రసాద్, మల్లెల కరుణ్, భూక్య సాయి,తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పై అక్రమంగా విధించిన కుట్ర కేసును బేషరతుగా వేయాలి!

**పి ఓ డబ్ల్యు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పై విధించిన పూసపల్లి కుట్ర అక్రమ కేసును బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ముద్రించిన ప్రచార పోస్టర్లను ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మణుగూరు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పై విధించిన పూసపల్లి కుట్ర అక్రమ కేసును ఎత్తి వేయాలని రాష్ట్రంలో ఉపా చట్టం కింద నమోదు చేసిన కేసులన్ని ఉపసంహరించు కోవాలని, ఎన్ ఐ ఏ దాడులు ఆపాలని



ప్రజాస్వామిక పద్ధతిలోనే పాలన కొనసాగాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు కొడిమి రాధ, సభ్యులు ఆర్ లక్ష్మి, ఐఎఫ్ టీ యు నాయకులు సాధన పల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం స్ఫూర్తికి తూట్లు పొడుస్తోన్న సింగరేణి అధికారుల వైఖరి.

**ఖితపూర్వక సమాచారం అడిగితే నిర్లక్ష్యం సిబ్బంది కొరతని సమాధానం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**అధికారుల నిర్లక్ష్యం అవినీతి కాంట్రాక్టర్లకు ఊతమిస్తున్నారేమో అనుమానం వ్యక్తం చేస్తున్న సామాజిక కార్యకర్త కర్నే బాబురావు ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి ఫిర్యాదు.

సమాచార హక్కు చట్టానికి మణుగూరు ఏరియా సింగరేణి అధికారులు తూట్లు పొడుస్తున్నారని ప్రజలకు ఉపయోగపడాల్సిన సమాచార హక్కు చట్టం ఆంక్షల చట్రం లో ఇరుక్కుని పోతోందని సామాజిక కార్యకర్త కర్నే బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు , ఈ మేరకు ఏరియా జిఎం దుర్గం రామచంద్రకి నికిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు బాబురావు తెలిపారు, ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఆయనకు ప్రకటన విడుదల చేశారు, వివరాలు ఎలా ఉన్నాయి సింగరేణి అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ఫిబ్రవరి 02, 2024 సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మురళీ మాన్ పవర్ ఏజెన్సీ కొత్త టెండర్లు నియమకం పట్ల ఖాళీల భర్తీకి చేపట్టిన చర్యలకు సంబంధించి లిఖిత పూర్వక సమాచారం కొరకు వివరాల కోసం దరఖాస్తు చేసిన తేదీ నుండి 30 రోజుల కాలవ్యవధిలో దరఖాస్తుదారునికి పూర్తి సమాచారాన్ని ఇవ్వవలసిన బాధ్యత సంబంధిత పౌర సమాచార అధికారికి ఉంటుంది. కానీ పౌర సమాచార అధికారి అయిన ఏరియా అధికార ప్రతినిధి కోరిన సమాచారాన్ని అందజేస్తే సదరు కాంట్రాక్టర్ చేసిన అవినీతి బాగోతం ఎక్కడ భట్టబయలు అవుతుందో నని ఉద్దేశ పూర్వకంగానే సమాచారాన్ని ఇవ్వకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని ఇవ్వడంతో మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలో ని పౌర సమాచార అధికారి మరియు ఆయన వద్ద పనిచేసే



ఏరియాలో చక్కని పారిశ్రామిక సంబంధాలను కొనసాగించాల్సిన మరో అధికారి చేస్తున్న జాప్యం ఏరియాలో లక్షల్లో సెక్యూరిటీ పోస్టులు అమ్ముకుంటున్న సెక్యూరిటీ కాంట్రాక్టర్ చేస్తున్న అవినీతి భాగోతం బట్టబయలు అవుతుందని ఉద్దేశపూర్వకంగా సమాచారాన్ని ఇవ్వడం లేదని తెలుస్తోందని ,సమాచార హక్కుల చట్టం దరఖాస్తులను పరిశీలించి చట్టప్రకారం ఇవ్వవలసిన సమాచారాన్ని ఇవ్వకుండా ఆర్ టి ఐ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ పి ఐ ఓ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపించి సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుల పట్ల చిన్న చూపుతో కోరిన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని సింగారం గెస్ట్ హౌస్ అడ్డాగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల పోస్టులు అమ్ముకుంటున్న సదరు కాంట్రాక్టర్ పై సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు దృష్టి పెట్టాలని మణుగూరు ఏరియా నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని లక్షలు పోగు చేసుకుంటున్నా సదరు మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ పై చర్యలు చేపట్టాలని ఈ అవినీతిపై ఏరియా కార్మిక సంఘాల నాయకులు కూడా స్పందించాలని ఆయన పత్రిక ముఖంగా కోరారు.

## పార్లమెంటు ఎన్నికల జాతీయ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**మంత్రిని సన్మానించిన రామగిరి మండల కాంగ్రెస్ నేతలు**



**సి.కె.న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) మార్చ్ 29:**హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఐటి మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా నియమితులైనందుకు గాను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కాంగ్రెస్ ప్రచార కమిటీ సభ్యులు ముత్యాల శ్రీనివాస్ మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ మరియు నాయకులు పాల్గొనడం జరిగింది..

## భక్తుల కొరకై భద్రాద్రి రామాలయానికి వీల్ చైర్ అందజేత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**



మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి ఆలయ ఈవో రమాదేవి చేతుల మీదుగా శు క్రవారం వీల్ చైర్ వితరణ చేయడం జరిగినది. ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు 120 వీల్ చైర్స్ అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి మాట్లాడుతూ, వికలాంగుల పట్ల ఫౌండేషన్ వారి సేవలను తెలుసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్ సభ్యులు సిలువేరు హరీష్ ,కుర్రే శ్రీనివాస్, చెరుకుపల్లి రమేష్, విజ్జగిరి రవితేజ మరియు ఆలయ క్యాంపు అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ తాలూరి రాఘవయ్య ఇంటి ముందు జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొడాలి శ్రీనివాస్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న కూడు గూడు నీడ అనే నినాదంతో పార్టీ స్థాపించారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఆ యుగ పురుషుడు ఎన్టీఆర్కి దక్కింది ఎన్టీ రామారావు అధికారంలో వచ్చిన తర్వాత నే ప్రజలకు సంక్షేమం ఏమిటో తెలిసింది ఆనాడే రెండు రూపాయల కిలో బియ్యం పక్కా ఇల్లు రైతులకు ఉచిత కరెంటు అనేక సంక్షేమ పథకాలు చేపట్టినారు ముఖ్యంగా తెలంగాణలో ప్రజలను పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండలీ కరణం తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ ది ముఖ్యంగా మహిళలకు ఆస్తిలో సగభాగం అలాగే దేశంలోనే మొట్ట మొదటిసారిగా మహిళలకు యూనివర్సిటీ స్థాపించిన ఘనత ఎన్టీఆర్ది అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కుంచాల రాజారాం అభినేని శ్రీనివాస్ ఖమ్మంపాటి సురేష్ కుమార్ తాళ్లూరి చిట్టిబాబు ప్రకాష్ రావు రేపాక రాంబాబు నూతలపాటి దాసయ్య పోటు వెంకటేశ్వరరావు అచ్యుతరావు రామకృష్ణ మహిళలు తాలూరి అనసూయ కోనేరు గౌతమి సీత మణీ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు పట్టుబడ్డ దొంగలు.

- ఇద్దరు పట్టుబడగా, ఇద్దురు పరారీ.
- దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండల కేంద్రంలోనీ క్లసర్ మిల్లు సమీపంలో




దొంగలు హల్చల్ చేశారు, గతంలో రైతులకు చెందిన మోటర్లు పలు పరికరాలు పట్టుకెళ్ళిన దొంగలు దొరకకుండా పోయారు, ఈ క్రమంలోనే గురువారం అర్ధరాత్రి గ్రామ చివర ఉన్న క్లసర్ మిల్లు వద్ద నలుగురు దొంగలు ట్రాలీ వాహనంలోకి దొంగతనంగా హెవీ జనరేటర్ ఎక్కిస్తున్న క్రమంలో బూర్గంపహడ్ గ్రామ రైతులకు ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. వారికి దేహశుద్ధి చేసి అర్ధరాత్రి పోలీసులకు అప్పగించారు. గతంలో రైతులకు చెందిన సామాగ్రి, మోటార్ల దొంగతనాలు వీరే చేసి ఉంటారని రైతులు భావిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్రామీణ వైద్యుల నూతన కమిటీ ఎన్నిక...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**
చర్ల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది .ఈ సమావేశానికి మండల పరిధిలోని గ్రామీణ వైద్యులు హాజరయ్యారు.గ్రామీణ వైద్యులు ఎదు ర్కొంటున్న సమస్యల పై చర్చించారు. మండల కమిటీ సమయం ముగిసి నందున నూతన కమిటీని సభ్యుల ఆమోదం ఏర్పాటు చేసారు. సంఘం జిల్లా నాయకులు పందిళ్ళపల్లి వెంకటే శ్వర్లు, కొప్పుల రాంబాబు, పోచం అంనం రాముల ఆధ్యర్యంలో నూతన కమిటీని ఎన్నిక జరిగింది. ముందుగా జిల్లా నాయకులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, మండల మాజీ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లులను మండల కమిటీ సభ్యులు అందరూ శాలువాకప్పి సత్కరించారు.మండల గౌరవ అధ్యక్షులు,బి.యోహాన్ వాడపల్లి విజయ సారధి, గౌరవ సలహాదారులు,మరియు జిల్లా నాయకులు కొప్పుల రాంబాబు నూతన మండల అధ్య క్షులు గా తాళ్లూరి రంగా రావు,ఉపాధ్య క్షులు దాగం శ్రీనువాస రావు, పూసం సాంబశివరావు, పి.మురళి ప్రధాన కార్యదర్శి వై.శ్రీను జాయింట్ కార్యదర్శి.ఎస్. మహేష్,ఎం.రమేష్, కోశాధికారి కిరణ్ కుమార్, కార్యదర్శిగా సిహెచ్ కృష్ణ, జి సతీష్,కార్యవర్గ సభ్యులు వి.కృష్ణార్జు నరావు, ఎం.వెంకటేశ్వర్లు, విష్ణు,సందీప్, ఎం.రాజులను సభ్యులు ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తాళ్లూరి రంగారావు, కార్యదర్శి వై శ్రీనులను నూతన కమిటీని శాలు వాలు కప్పి ఘనంగా సత్కరించా రు.ఈ కార్యక్ర మంలోమండల పరిధిలోని గ్రామీణ వైద్యులు సంక్షేమ సంఘం సభ్య లు అందరూ హాజరయ్యారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ



**తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి :**పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు నాయకులు కార్యకర్తలతో కలసి జెండా ఆవిష్కరణ చేసి %చీ=% గారి విగ్రహంనకు పూలమాల వేసి ఘనంగా నివాలర్పించిన పాశిం సునీల్ కుమార్ మాజీ శాసన సభ్యులు %ు% నియోజకవర్గ అభ్యర్థి
మీడియాతో మాట్లాడుతూ...
సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో నందమూరి తారకరామారావు చేతుల మీదుగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ ఘనమైనది.
42 వసంతాలు పూర్తి చేసుకుని 43 వసంతంలోకి అడుగుపెట్టింది.
పార్టీ ని స్థాపించిన 9 నెలలో తెలుగు బావుటను ఎగురవేసిన యుగపురుషుడు నందమూరి తారకరామారావు .అగ్ర కులాలకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని %దీజ/వీఖూా×వీ/రాజ/గు% లకు చేరువయ్యేలా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది.
కిలో బియ్యం 2 రూపాయలకే అందిచారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం %ూజ/గు% లకు సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాటశాలలు ఏర్పాటు చేసి సంక్షేమ పాలనకు బాటలు వేసింది టీడీపీదే అన్నారు ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కుతో పాటు విద్య ఉపాది,రాజకీయ సామాజిక రంగాలలో అవకాశం కల్పించింది.
నందమూరి తారకరామారావు ఆశయాలను ,పార్టీ ని ముందుండి నడిపిస్తున్న మా నాయకుడు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడలలో మేము నడవడం ఆనందంగా ఉంది, జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ని గెలిపించుకుని చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రజలందరూ సిద్దంగా ఉన్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,కార్యదర్శి నెలబల్లి బాస్కర్ రెడ్డి,పట్టణ అద్యక్షులు పులిమి శ్రీనివాసరావు, మండల పార్టీ అద్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, పార్లమెంట్ /నియోజకవర్గ/మండల/పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




**సీ కే న్యూస్ :**తిరుపతి మహానగరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఉదయ్ ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ నందు తిరుపతి బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, భాను ప్రకాష్ నాయుడు, తిరుపతి ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గారు ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి నాయకుల పరిచయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి బిజెపి ఎంపి అభ్యర్థి డాక్టర్ శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు గారికి ఘన స్వాగతం పలికిన జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నేతలు..,
తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో అన్ని రంగాల అభివృద్ధి చేస్తామని తెలిపారు..,
ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో దేశంలో ఉండడం వలన ప్రపంచంలో మన దేశ కీర్తి ప్రతిష్టలు పెరుగుతున్నాయని వివరించారు..,
రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి అయినటువంటి తనను తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..,

# సీ కే న్యూస్ కథనానికి స్పందించిన అధికారులు





● **సీకే న్యూస్ ప్రత్యేక కథనం సులిగిరి తరుణ్ జర్నలిస్ట్**

**సీ కే న్యూస్ ప్రతినిధి,పెంట్లవెల్లి:**
పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో గత 10 రోజుల నుంచి గ్రామంలో ఉన్న గాంధీనగర్, దోసకాయల పేట కాలనీకి త్రాగే నీరు మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు అల్లాడిపోతున్నారు గ్రామానికి నియమించిన ప్రత్యేక అధికారికి గ్రామపంచాయతీ కార్యదర్శి కీ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని పరిస్థితి గ్రామంలో కనబడుతుందని గ్రామానికి నియమించిన ప్రత్యేక అధికారిపై గ్రామ సీకే న్యూస్ జర్నలిస్టు తరుణ్ ప్రత్యేక కథనం రాయగా శుక్రవారం మండల మరియు స్థానిక ప్రత్యేక అధికారులు స్పందించడం జరిగింది వివరాల్లోకి వెళితే శుక్రవారం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామంలో ఉన్న త్రాగే నీళ్ల బోర్ల వద్ద నిరసన చేస్తూ గ్రామ విలేకరుల ముందు వారి ఆవేదన వ్యక్తం చేస్తూ వారి సమస్యలు తెలుపుకున్నారు ఇప్పటికీ ఎన్నోసార్లు గ్రామ అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు తెలుపుకున్నా పట్టించుకోని పరిస్థితి ఉందని వారు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికైనా గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అధికారులపై మండిపడుతూ మాట్లాడడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన అంటే ఇలాగే ఉంటుందా..? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నియమించిన ప్రత్యేక అధికారులపై మండిపడుతూ ప్రభుత్వ పాలన ప్రజాపాలన ఈ విధంగా ఉంటే ప్రజలకు ఇబ్బందులు తప్పవని వారు గ్రామాలకు నియమించిన ప్రత్యేక అధికారులపై మండిపడుతూ మాట్లాడడం జరిగింది అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకే అధికారులు అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన అనేది మొదలు పెట్టారని ఇక్కడ చూస్తే అధికారులు ఎక్కడో ఉండి సమాధానం చెబుతున్నారని ప్రత్యక్షంగా పనులు కావట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు

### మండల స్థానిక ప్రత్యేక అధికారులను ఫోన్ లో వివరణ కోరగా...

నిరసన అనంతరం గ్రామ ప్రజలు మరియు స్థానిక విలేకరులు అధికారులను వివరణ కోరగా వెంటనే స్పందించిన ప్రత్యేక అధికారులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి . విషయానికి వచ్చినట్లయితే గ్రామానికి వచ్చే త్రాగునీటి బోరు లో నీరు అందకపోవడంతో నీటి సమస్య ఉందని అధికారులు స్పష్టం చేశారు అలాగే గ్రామంలో ఉన్న రైతు బోరు తో, గ్రామాలకు నీళ్లు వచ్చే విధంగా రైతుతో మాట్లాడి వెంటనే రైతు బోరు నుంచి గ్రామాలకు త్రాగునీరు వచ్చేలా గ్రామంలో ఉన్న వాటర్ మ్యాన్ ల ద్వారా పైపులు తెప్పించి కనెక్షన్ ఇప్పించాడు అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా యొక్క ఆవేదనకు స్పందించి త్రాగునీటి సమస్యను తీర్చడానికి ప్రయత్నిస్తున్న ప్రత్యేక అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు కుంటున్నామని వారు మాట్లాడడం జరిగింది అలాగే ఎలాంటి సమస్యలైనా ఇలాగే పట్టించుకొని గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో దోసకాయల పేట గాంధీనగర్ కాలనీ గ్రామస్తులు నాగేష్ , కురుమూర్తి , బీరయ్య, వెంకటస్వామి,బిళ్ళ శ్రీను రెడ్డి ,శ్రీను రెడ్డి, గోవిందు , బీరయ్య తదితరులు పెద్ద ఎత్తున ఈ నిరసనలో పాల్గొన్నారు



## జటప్రోలు గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఎక్కడా...?



నేటికీ గ్రామానికి రాని స్పెషల్ ఆఫీసర్
గ్రామంలో పలు సమస్యలపై ప్రజల ఆరాటం
ప్రస్తుతం గ్రామంలో నీటి సమస్యపై అల్లాడుతున్న గ్రామస్తులు
వారం రోజులుగా అల్లాడుతున్న పట్టించుకోనీ అధికారులు
అసలు స్పెషల్ ఆఫీసర్ ఎవరో తెలియని పరిస్థితిలో గ్రామ ప్రజలు

సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో గత వారం రోజుల నుంచి గ్రామంలో ఉన్న గాంధీనగర్ (దోసకాయల పేట) గ్రామస్తులు త్రాగు నీరు మిషన్ భగీరథ నీళ్ల రాకా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గ్రామంలో వారం రోజులవుతున్నా ఎవరు కూడా పట్టించుకోని పరిస్థితి గ్రామంలో కనిపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో గ్రామాలకు నియమించిన ప్రత్యేక అధికారి నేటి కీ గ్రామాన్ని సందర్శించని పరిస్థితి ఉందని , గ్రామస్తులు అల్లాడిపోతున్నారు. అసలు గ్రామానికి ప్రత్యేక అధికారి ఎవరో తెలియని పరిస్థితిలో గ్రామస్తులు ఉన్నారని తెలుస్తుంది గ్రామంలో గ్రామ వాట్స్ యాప్ గ్రూప్ లలో గ్రామస్తులు వారి వారి ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు అలాగే గ్రామంలో ఉన్న పంచాయితీ కార్యదర్శి కూడా ఎలాంటి చర్య తీసుకోవడం లేదనీ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే గ్రామంలో ఉన్న సమస్యలు పట్టించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో గ్రామానికి నియమించిన ప్రత్యేక అధికారి తక్షణమే గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు తెలిపారు

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక
24 Mar 2024
https://epaper.cknewstv.in/clip/12322

## తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం నిండలి చర్చి నందు

● **గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యతను గురించి చెప్పిన పాస్టర్ రెవరెండ్ జి రవికుమార్**

● **క్రైస్తవులు జరుపుకునే ముఖ్యమైన పండుగలు మూడు.**

**సీ కే న్యూస్**

1. లోకరక్షకుడు యేసుప్రభు పుట్టినరోజు క్రిస్మస్
2. యేసుప్రభుని శిలువ వేసిన రోజు గుడ్ ఫ్రైడే,
3. యేసుప్రభు సమాధి నుంచి తిరిగి పునరుత్థానుడిగా వచ్చిన రోజు ఈస్టర్.

యేసుక్రీస్తుని శిలువ వేసిన రోజుగా గుడ్ ఫ్రైడే జరుపుకుంటారు. ఈ ఏడాది గుడ్ ఫ్రైడే మార్చి 29న వచ్చింది. కల్వరి గిరి మీద ఆయన మరణాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు గుడ్ ఫ్రైడేని జరుపుకుంటారు. అందరూ ఆరోజు చర్చికి వెళ్లి ప్రార్థనలు చేస్తారు. తమ పాపాల నుంచి విముక్తి కలిగించమని వేడుకుంటారు. బైబిల్ ప్రకారం గుడ్ ఫ్రైడే అనేది ఒక విచారకరమైన రోజు కానీ మానవాళిని పాపాల నుంచి రక్షించడం కోసం ప్రభువైన యేసుక్రీస్తు తన ప్రాణాలను అర్పించిన రోజు. పాపాల నుంచి విముక్తి కలిగించడం కోసం తనని తాను సంతోషంగా త్యాగం చేసుకున్న రోజు. అందుకే ఆ రోజునే మంచి రోజుగా భావిస్తారు. గుడ్ ఫ్రైడే గా పిలుస్తారు.

### గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యత

లోక రక్షణ కోసం యేసుక్రీస్తు వారు తల్లి మరియ గర్భాన జన్మించారు. ప్రజలను చెడు నుంచి మంచివైపు నడిపించడం కోసం శ్రమించారు. దైవ కుమారుడైన యేసుక్రీస్తు సాధారణ మనిషిగా భూమి మీదకు వచ్చి మనుషులు పడే కష్టాలన్నీ అనుభవించాడు. పాపాలు చేస్తున్న వారిని సన్మార్గంలో నడిపించడం కోసం ప్రయత్నించాడు. ఆయన వెంట ఎప్పుడూ 12 మంది శిష్యులు ఉంటారు. ప్రభు బోధనలు వినేందుకు ఎంతో మంది ఆసక్తి చూపించేవారు.
అయితే ప్రజలందరూ యేసుక్రీస్తు మాటలకు ప్రభావితమవుతున్నారని రోమీయులు కక్షగడతారు. ఎలాగైనా ఆయన్ను అణిచివేయాలని చూస్తారు. రోమా సైనికులకు యేసుక్రీస్తు శిష్యులలో ఒకడైన ఇస్కరియోతు సహాయం చేస్తాడు. అతడు డబ్బు మనిషి. యూదుల రాజుగా తనని తాను ప్రకటించుకున్నాడని అబద్ధపు నింద మోపి యేసుక్రీస్తుని రోమా సైనికులకు అప్పగిస్తాడు.
ఇస్కరియోతు చేసే ద్రోహం గురించి యేసుక్రీస్తు వారికి ముందుగానే తెలుసు. అయినప్పటికీ ఆయన ప్రజలను పాపాల నుంచి రక్షించడం కోసం ప్రాణత్యాగం చేయాలనేది తన కర్తవ్యంగా భావించారు. గుడ్ ఫ్రైడే ముందు రోజు తన శిష్యులు అందరికీ యేసుక్రీస్తు ప్రభు రాత్రి భోజనం ఇచ్చారు. మరుసటి రోజు గెత్సెమని తోటలో ప్రార్థన చేసుకుంటుండగా రోమా సైనికులు వచ్చి యేసుక్రీస్తుని బందీగా చేసుకుంటారు. ఆయన మీద ద్వేషంతో రగిలిపోతారు. యేసుక్రీస్తు అంటే నచ్చని కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పి దుర్భాషలాడుతూ శిలువ వేయాలని గట్టిగా అరుస్తారు. రోమ్ చక్రవర్తి అలాగే శిలువ శిక్ష విధిస్తాడు.

### ముళ్ళ కిరీటం పెట్టి

రోమ్ సైనికులు యేసుక్రీస్తు వారిని అత్యంత దారుణంగా హింసిస్తూ ముళ్ళ కొరడాలతో కొడుతూ చిత్రహింసలకు గురిచేస్తారు. యూదుల రాజువి కదా అంటూ హేళనగా మాట్లాడుతూ ఆయన తలకు ముళ్ళ కిరీటాన్ని గుచ్చుతారు. శరీరమంతా మాంసం ముద్దలా మారి, రక్తం ధారలై ప్రవహిస్తూ ఉన్న బాధను ఆయన అనుభవించారు.
శిలువను భుజాలపై మోస్తూ కల్వరి గిరి వరకు రోమా సైనికులు నడిపిస్తారు. దారి మధ్యలో కొరడాలతో కొడుతూ హేళన చేస్తూ తీవ్రంగా అవమానిస్తారు. చేతులు కాళ్లను మేకులతో కొట్టి ఆయనను శిలువపై వేలాడదీశారు.

### యేసు క్రీస్తు శిలువ మీద పలికిన ఏడు మాటలు

యేసుక్రీస్తు వారు శిలువ మీద ఏడు మాటలు పలికారు. గుడ్ ఫ్రైడే రోజు క్రైస్తవులు ప్రతి ఒక్కరూ ఆ ఏడు మాటలు జ్ఞాపకం చేసుకుంటారు. తమని పాపాల నుంచి రక్షించడం కోసం యేసు క్రీస్తు అనుభవించిన బాధను తలుచుకుంటారు.

మొదటి మాట: తండ్రి వీరేమి చేయుచున్నారు వీరెరుగరు కనుక వీరిని క్షమించుము
శరీరం మొత్తం మాంసం ముద్దగా మారి రక్తం ధారలై ప్రవహిస్తున్న యేసుక్రీస్తు తన గురించి కాకుండా తనని హింసించిన వారి కోసం శిలువ మీద ఉండి ప్రార్థించారు. వారిని క్షమించమని తన శత్రువులను విడిచిపెట్టమని తండ్రిని కోరుకుంటున్నాడు.

**రెండో మాట: నేడు నీవు కూడా నాతో పరదైశులో ఉంటావు**
యేసుక్రీస్తుని శిలువ వేసినప్పుడు ఆయనకు కుడివైపున ఒక దొంగ, ఎడమవైపున మరొక దొంగని కూడా శిలువ వేస్తారు. అయితే అందులో ఎడమవైపు ఉన్న దొంగ నువ్వు ప్రభువు బిడ్డవని చెప్పుకుంటున్నావు కదా నిన్ను నువ్వు కాపాడుకొని మమ్మల్ని కూడా కాపాడమని మాట్లాడతాడు. అయితే కుడివైపు ఉన్న దొంగ మాత్రం యేసుక్రీస్తు మహిమను గ్రహించి నీవు నీ రాజ్యంలోకి వెళ్ళినప్పుడు నన్ను కూడా జ్ఞాపకం చేసుకో అని అడుగుతాడు. ఆ సమయంలో యేసుక్రీస్తు వారు ఆ దొంగకి పాప క్షమాపణ కలిగిస్తూ నేడు నీవు నాతో కూడా పరదైశులో ఉంటావని చెప్పారు.
మూడో మాట: యోహాను అనే శిష్యుడిని తన తల్లికి చూపిస్తూ అమ్మా ఇదిగో నీ కుమారుడు.. శిష్యుడి వైపు చూస్తూ ఇదిగో నీ తల్లి
యేసుక్రీస్తు 12 మంది శిష్యులలో యోహాను ఒకరు. నిత్యం యేసును వెంబడిస్తూ వాక్యానుసారం జీవించాడు. తను చనిపోయిన తర్వాత తన తల్లి బాధ్యతను తీసుకోవాల్సిందిగా యోహానుకి అప్పగించాడు.
**నాలుగో మాట:** యేసు బిగ్గర శబ్దంతో ఏలోయి ఏలోయి లామా సభక్తాని అని అరిచాడు అంటే ఆ మాటకు అర్థం నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి
**ఐదో మాట: నేను దప్పిగొనుచున్నాను**
భూమ్యాకాశాలను సృష్టించిన సృష్టికర్త కుమారుడు అయిన యేసుక్రీస్తు దప్పికొనుచున్నాను అని అంటారు. ఆ సమయంలో రోమా సైనికులు తమ వికృతి చేష్టలు చేస్తూ చాలా దుర్మార్గంగా ప్రవర్తిస్తారు. ఒక చేదు చిరకలో స్పాంజి ముంచి ఆయన నోటికి అందించి దప్పిగొనుచున్నాను అన్నావ్ కదా తాగు అని చెప్పి అందిస్తారు.
**ఆరో మాట:**యేసు ఆ చిరకను పుచ్చుకుని సమాప్తమైనదని చెప్పి తలవంచెను
ఆ సమయంలో యేసుక్రీస్తు నీరసంగా బాధగా చెప్పలేదు. బిగ్గరగా కేక వేస్తూ విజయోత్సాహంతో సమాప్తం అయినది అని అన్నారు. తాను ఈ లోకానికి వచ్చిన పని అయిపోయినదని చెప్తూ సమాప్తమైనదని పలికెను.
**ఏడో మాట:** గట్టిగా కేక వేస్తూ.. తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను అని చెప్పి ప్రాణము విడిచెను. అప్పుడు సమయం 3 గంటలు. ఆ సమయంలో లోకమంతా చీకటి అలుముకుంది. మొత్తం నిశ్శబ్ద వాతావరణంతో నిండిపోయింది. మరియమ్మ తన కుమారుడిని తలుచుకుని రోదించింది.



## అగ్ని బాధిత కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా.

**డాక్టర్ జమాల్ ఖాన్**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),మార్చ్ 29,**ఉమ్మడీ ఖమ్మం జిల్లా చింతూరు మండలంలోని ఏజి కోడేరు గ్రామపంచాయతీ పరిధిలో మల్లెతోట గ్రామంలో గురువారం సంభవించిన అగ్ని ప్రమాదంలో ఏడుగురి ఇల్లు పూర్తిగా కాలి దద్దమయ్యాయి. విషయం తెలుసుకున్న ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ హుటాహుటిన మల్లెతోట ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించి నేనున్నానని ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రి మరియు నిత్యవసరాలు అందించే ఏర్పాట్లు చేస్తానని భరోసా ఇచ్చారు. కాకా శర్మయ్య ఇల్లు పూర్తిగా కాలిపోవడం తో ధాన్యంతో పాటుగా 30 వేల రూపాయల నగదు బంగారు ఆభరణాలు లక్ష రూపాయలు పైచిలుకు వస్తువులు కాలి బూడి దయ్యాయి. కాక ప్రసాద్ మరో అగ్ని బాధితులు ఇంటికి సంబంధించిన నిత్యావసర వస్తువులతో పాటుగా మంచాలు బీరువాలు వంట సామాగ్రితో పాటు పూర్తిగా బూడిద పాలయ్యాయి. ముచ్చిక మల్లయ్య, ముచ్చిక బిగ్ బాస్, ముచ్చిక కళ్యాణ్ కాక సీతమ్మ గొర్రె పిచ్చిరెడ్డి మొత్తం ఏడుగురు ఇల్లు కాలిపోవడం తో వారందరికీ ఇంటి నిర్మాణానికి రేకులు ఇనుప పైపులు తో పాటుగా బియ్యం ఉప్పు పప్పు నూనెలు వంటి నిత్యాసనాలు కూడా అందజేస్తామని ఎటువంటి భయం అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. కూనవరం మండలం కొండరాజుపేట గ్రామానికి బంధువుల వివాహానికి వెళ్లి శుభకార్యంలో హాజరైన సమయంలో అగ్నిప్రమాదం సంభవించడం తో ఇంటి వద్ద ఎవరు లేని కారణంగా పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లిందని ఎవరు ఎంత ఇచ్చినా జరిగిన నష్టం ఎవరు పూడ్చలేనిదని తమ వంతు సహాయంగా కొంతమేర సహకారం అందటం జరుగుతుందని తెలిపారు. జమాల్ ఖాన్ గ్రామాన్ని సందర్శించిన క్షణంలో బాధితులంతా చుట్టుముట్టి ఏకరువు పెట్టారు. వరదల సమయంలో చేసిన సాయం మరువ లేదని మరల తమకు జరిగిన అగ్ని ప్రమాదంలో మీరే మమ్మల్ని ఆదుకోవాలని బాధితులు రోదించారు. తక్షణమే ఇంటి కొలతలు తీసుకొని కావలసిన రేకులు పైపులు అంచనా వేశారు. వంట సామాగ్రి గిన్నెలు పాత్రలు ప్లేట్స్ కూడా బాధిత కుటుంబాలకు వెంటనే ఏర్పాట్లు చేస్తామని జమాల్ ఖాన్ తెలియజేశారు. ఘటన స్థలానికి చింతూరు తహసిల్దార్ నజీముల్లాషా ప్రజా ప్రతినిధులు ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు చర్ప డి మురళి, ఎంపీపీ అమల, వైస్ ఎంపీపీ చిన్ని, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం పర్యటనకు వచ్చిన దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 29,**
తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ అయ్యర్, కమిషనర్ హనుమంతరావు భద్రాచలం పర్యటనకు విచ్చేశారు. శుక్రవారం భద్రాచలం పర్యటనకు వచ్చిన దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు కమిషనర్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రతిక్ జైన్, దేవస్థానం ఈవో రమాదేవి భద్రాచలంలోని బ్రిడ్జి పాయింట్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో రమాదేవి మరియు అర్చక స్వాములు సీతారామ చంద్రస్వామి దర్శనానికి వచ్చిన వీరికి ఘన స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద మరియు గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ తాయారమ్మ వారిని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలియజేసి పట్టు వస్త్రాలు మరియు తీర్థప్రసాదాలు అందించారు. అంతకుముందు బ్రిడ్జి పాయింట్ పక్కన భక్తుల సౌకర్యార్థం నిర్మాణం చేపట్టే టూరిజంకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి భక్తులకు సరిపడేలా వసతి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించే విధంగా నిర్మాణం చేపట్టాలని



అధికారులకు సూచించారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం జరిగే మిథిలా స్టేడియంను సందర్శించారు. స్వామివారి కళ్యాణం తిలకించే విఐపి లకు భక్తులకు కలగజేసే ఏర్పాట్ల గురించి దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవస్థానంలోని లడ్డూల తయారీ కేంద్రం మరియు దేవస్థానం ప్రాంగణంలోని పరిసరాలను పరిశీలించి భక్తులకు అనుకూలంగా దర్శనం చేసుకునేలా రోప్ మరియు మ్యాటును ఏర్పాటు చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ యాత్రను జయప్రదం చేయండి.

- జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**ఏప్రిల్ 4న కొత్తగూడెం పట్టణంలో జరిగే రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జి, బూర్గంపాడు అధ్యక్షులు పిల్లి రవి వర్మ పిలుపు నిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ముక్కలు చేసేందుకు బిజెపి, ఆర్ ఎస్ ఎస్ శక్తులు కుయుక్తులు పడుతున్నాయని బిజెపి అధికారులకు వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల మనుగడ కష్టతరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మతత్వ బిజెపికి ఓటు వేస్తే మన కళ్ళను మనమే వచ్చుకున్నట్లు అవుతుందని బాబాసాహెబ్ చేసిన కృషికి ఫలితం ఉండదని అన్నారు. అందుకే రాజ్యాంగం విరుద్ధంగా పనిచేయాలను కుంటున్న బిజెపికి ఓటు వేయవద్దని రాజ్యాంగ రక్షణ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాలను కలుపుకొని రాజ్యాంగ రక్షణ యాత్ర రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన అలంపూర్ నుంచి ప్రారంభించే రాజ్యాంగ రక్షణ యాత్ర ఏప్రిల్ 8వ తేదీన హైదరాబాదులో బహిరంగ సభ ద్వారా ముగింపు కార్యక్రమం ఉంటుందని అన్నారు. రానున్న దేశవ్యాప్త ఎలక్షన్లో మతత్వ పార్టీ అయినటువంటి బిజెపి 400 సీట్లు పైగా గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, రాజ్యాంగాన్ని రక్షించు కోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. బహుజనులంతా ఏకమై మన వాదుల కుట్రలను తిప్పి కొట్టాలని ఎద్దేవా చేశారు.. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మానాడు జిల్లా నాయకురాలు బోడ దివ్య, ఎడ్ల అజిత్, నల్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న బంగారు ఆభరణాలను అప్పగించిన హెూంగార్డు శ్రీశైలం.........

- నిజాయితీ చాటుకోవడం పట్ల అధికారుల భక్తుల, అభినందనలు...



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 29:**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చేసిన సిద్దిపేటకు చెందిన శ్రీనివాస్ లక్ష్మి దంపతులకు చెందిన బంగారు ఆభరణాల బాక్స్ ను శుక్రవారం పోగొట్టుకోగా విధుల్లో ఉన్న హెూంగార్డు శ్రీశైలం కు దొరకడంతో వారికి అప్పగించి నిజాయితీని చాటుకున్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనం అనంతరం పాత గుట్ట శ్రీ స్వామి వారి దర్శనం కోసం వెళ్లిన సిద్దిపేటకు చెందిన శ్రీనివాస్ లక్ష్మీ దంపతులు వెంట తీసుకువచ్చిన బంగారు ఆభరణాల బాక్స్ క్యూ లైన్ లో పడిపోగా అదే సమయంలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీశైలం అనే హెూంగార్డు బంగారు చెవి కమ్మలు ఉన్న అట్టి బాక్సును పోగొట్టుకున్న వారి వివరాలు సేకరించి ఆలయ అధికారుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా హెూంగార్డు శ్రీశైలం ను ఆలయ అధికారులు శ్రీనివాస్ లక్ష్మీ దంపతులు అభినందించారు కృతజ్ఞతలు చెప్పారు.

# గ్రామాలలో ప్రజలకు వస్తున్న అనారోగ్య సమస్యల పై ప్రభుత్వమే సర్వే నిర్వహించాలి.-పి వై ఎల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**చర్ల మండలంలోని గ్రామాలలో ప్రజలకు అనారోగ్య సమస్యలు విశ్వ జ్వరాలు కిడ్నీ సమస్యలు రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం లాంటి జబ్బులతో ప్రజలు మంచాన పడుతున్నారు. ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి దేని ద్వారా వస్తున్నాయి అనేది ప్రభుత్వం సర్వే చేయాలని ప్రగతి శీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ అధికారులు కోరారు. గత సంవత్సర కాలంగా గ్రామాలలో ప్రజలు అనేక రోగాలకు బలవుతున్నారు. దీనిపై గతంలో అధికారులకు వినతి పత్రాలు కూడా ఇచ్చి ఉన్నాము సర్వే చేయాలని ప్రభుత్వా వైద్య అధికారులను నియమించాలని హాస్పిటల్ లో సమస్యలను పరిష్కరించాలని కనీస సౌకర్యాలు నెలకొల్పాలని చెప్పియున్నాము ఇంతవరకు ఆ సమస్యలను పట్టించుకున్న నాధుడే లేడు ఒక మేరకు చర్ల మండలం పై ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమను చూపిస్తున్నాయి అనేది కళ్లకు కట్టినట్టుగా అర్థమవు తుంది ఈ ఏజెన్సీలో గిరిజనులు ఎక్కువ మంది నివసిస్తున్నారు అనారోగ్యాలకు గురవుతున్నారు వారి పట్ల జాలి దయ గుణం లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన తెలియజేశారు తక్షణమే ప్రభుత్వ అధికారులు గ్రామాలలో సర్వే చేసి అనారోగ్య సమస్యలకు కారణాలయం తో తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించకపోతే ప్రగతిశీల యువజన సంఘం పిఒఎల్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు చేయవలసి వస్తుందని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల నాయకులు సెంకర్ పెద్దిరాజు వంశీ నరసింహ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపితో పొత్తులో ఉండి కాంగ్రెస్ పార్టీలో టికెట్ అడగటం సరైన పద్ధతి కాదు.

అల్లాడి పాల్ రాజ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**జాతీయ మాల మాహనాడు, మాలల ఐక్యవేదిక, రాష్ట్ర కన్వీనర్ దామల్ల సత్యం జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ టికెట్ రాకపోతే మాలాల మీద ఏడవటం సబబు కాదు అది మీకు తగదు. తెలంగాణ మాల మాహనాడు మాలల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దామల్ల సత్యం, అల్లాడి పౌల్ రాజ్ మాలల జనాభా తక్కువ ఉన్నదంటూ తప్పుడు లెక్కలతో మాలలకు సీట్లు కేటాయించొద్దంటూ వినతి పత్రాలు ఇస్తున్న వారికి మేము మాల మహానాడు వేదిక నుండి చెప్తున్నాం మాలల జనాభా 18 లక్షల అని ఎవరు చెప్పారు, ఏమన్నా లెక్కలు ఉంటే చూపెట్టండి. అదే విధంగా 80 లక్షల మంది ఉన్నాము అని మీరు ఆధారాలు లేని తప్పుడు లెక్కలు చెప్పుకుంటున్నారు, అది సరైన పద్ధతి కాదు. కాంగ్రెస్ పార్టీ కి మొదటి నుండి కూడా మాలలు, మాల ఉప కులాలు మెజారిటీ గా ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ తోనే ఉన్నారు ఉంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం లో మాలలు ప్రముఖ పాత్రను పోషించారు. మళ్లీ పార్లమెంటు ఎలక్షన్లో కూడా మాలలు సత్తా చాటు తామని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఎప్పటి నుండో మాలలు కాంగ్రెస్ పార్టీని భుజాని కెత్తుకొని మోస్తున్నారు. అలాంటి మాలలకు సీట్లు కేటాయించడం న్యాయ బద్ధమైనదే అని వారు తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చే మనువాదుల తో జతకడుతున్న వారికి మీరు కొమ్ము కాస్తున్నారు కాబట్టి వారిని మీరు అత్యధిక స్థానాలు వారి దగ్గరే తెచ్చుకోవాలని వారు సూచించారు. మీ సత్తా ఏందో మీరు మద్దతుగా తెలిపే పార్టీలో నిరూపించు కోండి. ప్రతిదానికి మాలల మీద పడి ఏడవడం అనేది సరైన పద్ధతి కాదు. రాబోయే రోజుల్లో మాలల సత్తా ఏంటో నిరూపించడానికి మరొక మా మాలల యుద్ధభూమి శంకారావం సభను నిర్వహించడానికి చెన్నయ్య, రాములు, రమేష్, కిషన్ మొగు జాతీయ, రాష్ట్ర నాయకులు అందరూ కూడా ఆలోచనలు చేస్తున్నారని వారికి ఈ సందర్భంగా తెలియజేసినారు. ప్రతిసారి ఎలక్షన్స్ వచ్చినప్పుడు అల్లా మాలల మీద బురద జల్లడం అనేది వారికి సరైన పద్ధతి కాదని అల్లాడి పాల్రాజు హెచ్చరించారు. వారి ధోరణి మార్చుకోకపోతే దళిత జాతులు అయోమయంలో ఉన్నాయి, ఇకనైనా ధోరణి మార్చుకొని దళిత జాతుల ఉద్ధరణకై, రిజర్వేషన్స్ పెంపుకోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పన కోసమే మాలలు ముందుండి చేసే పోరాటల్లో కలసి రావాలని వారు సూచించారు.

# ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు.

**-యేసయ్య దీవెనలు ప్రజలందరిపై ఉండాలి.**

**-ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.**

**సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఆర్ సి ఏమ్ చర్చ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం మెయిన్ రోడ్ లో యేసు ప్రభువు పాదయాత్ర లో పాల్గొని, సిలువును మోశారు. పెనుబల్లి ఆర్.సీ.ఎమ్, కల్లూరు పట్టణం లోనీ ఆర్ .సీ.ఎమ్ చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ భగవంతుడు ప్రతి కుటుంబాని దీవించాలని, గత 40 రోజులు నుండి ఉపవాస ప్రార్ధన నిర్వహించి గుడ్ ఫ్రైడే రోజు యేసు క్రీస్తు మరణం అనంతరం ఉపవాస దీక్షను విడవనున్నారని వారికి దేవుని కృపతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్రిస్టియన్ సోదర సోదరీమణులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు



తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కమిటీలకు అభినందనలు.

- సమస్యల సాధనకు ఐక్యంగా కృషి చేయాలి
- మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షులు. వలిగొండ మండలం మొగిలి పాక గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాల రాజు మార్చి 29.** కొత్తగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు కమిటీలకు అభినందనలు తెలియజేస్తూ కోర్టులలో పేరుకుపోయిన సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షుడు పిలుపునిచ్చారు భువనగిరి అధ్యక్ష కార్యదర్శులుబబ్బూరి హరినాథ్, ప్రధాన కార్యదర్శి కుక్కదువు కృష్ణ, రామన్నపేట అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ మజీద్, కెమా రామదాసు, ఆలేరు అధ్యక్షుడు జూకంటి రవీందర్, చౌటుప్పల్ అధ్యక్ష కార్యదర్శులు ఉడుగు శ్రీనివాస్, రాపోలు వేణు, మరియు అన్ని బార్ అసోసియేషన్స్ ఆఫీస్ బేరర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కమిటీ శుభాభివందనాలు తెలియజేశారు. జిల్లాలోని వివిధ కోర్టు సముదాయాలకు సొంతభవనాలు, కోర్టులలో సరియైన సిబ్బంది లేక, ఉన్న కోర్టులలో మౌలిక సదుపాయాలు న్యాయవాదుల విశ్రాంతి గదులు, మంచినీరు, మరుగుదొడ్లు, లేక క్లైంట్లు మరియు లాయర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను పై స్థాయి జడ్జిల దృష్టికి తీసుకుపోయి సమస్యల సాధనకు కృషి చేయాలని జిల్లాలో పెరుగుతున్న క్రైమ్ రేటు ను తగ్గించేందుకు బార్ మరియు బెంచ్ సమన్వయంతో కృషి చేయాలని అన్ని కమిటీలు ఐక్యంగా ముందుకు పోయి విజయాలు సాధించాలని ఆయన కోరారులి

# ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలి.-ఐ ఎఫ్ టి యు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నూతన ఎస్ ఓ టూ జిఎం గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేత ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం నూతన ఎస్ ఓ టూ జిఎం గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేసారు, ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ మాట్లాడుతూ ఐ.ఎఫ్.టి.యు విజ్ఞప్తి మేరకు సింగరేణి వ్యాప్తంగా ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లకు ఉచితంగా ఖాకీ యూనిఫామ్ ఏర్పాటు చేయటం పట్ల సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాం, అన్నారు, అలాగే హర్షం కూడా వ్యక్తం చేస్తున్నామన్నారు, అలాగే మణుగూరులో కూడా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫామ్ ఇచ్చే విషయంలో సదరు నూతన కాంట్రాక్టర్ కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఖాకీ యూనిఫామ్ వలన ఇతర ఏరియాలలో రానీ ఇబ్బందులు మణుగూరులో ఎందుకు వస్తాయని కాంట్రాక్టర్ ఊహిస్తున్నారో మాకు అర్థం కావడం లేదన్నారు, యూనిఫామ్ ఇప్పించడంలో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని, ఏరియా యాజమాన్యం తగు ఆ దేశాలు జారీచేస్తే సదరు కాంట్రాక్టర్ పాటించాల్సిందేనని , దయచేసి ఏరియా ఎస్ ఓ టు జిఎం గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మీరు చొరవ చూపి మణుగూరు ఏరియాలో కూడా ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లకు ఎలాంటి షరతులు లేకుండా కూడా ఖాకీ యూనిఫామ్ మరియు ఇతర వస్తువులు కూడా ఉచితంగా ఇచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, పి ఆంజనేయులు, డి వీరబాబు, వై ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు : జిల్లా కలెక్టర్ ప్రియాంక అల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**
ధాన్యం తూకంలో తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్?చార్జీల పై చర్యలు తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్? ప్రియాంక అల హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్?లో ధాన్యం కొనుగోళ్ల పై పలు శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ యాసంగి నుంచి ఐరీస్? ద్వారా ధాన్యం సేకరణ పద్ధతిని అమలు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 128 ధాన్యం కొనుగోళు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏ గ్రేడ్? ధాన్యం క్వింటాకు రూ. 2,203, బీ గ్రేడ్? రకానికి రూ. 2,183 మద్దతు ధర చెల్లించనున్నట్టు తెలిపారు.
కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం ధాన్యం మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలతో రూపొందించిన వాల్? పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రోగ్రాంలో అడిషనల్? కలెక్టర్? వేణుగోపాల్?, డీఆర్డీవో విద్యాచందన, పౌరసరఫరాల సంస్థ మేనేజర్? త్రినాథ్?, పౌరసరఫరాల అధికారి రుక్మిణి, డీసీవో కుర్షీద్?, డీఏవో బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎటువంటి సమస్య వచ్చిన అండగా ఉంటా

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్



**29 మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**టీడీపీ కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు వచ్చిన అండగా ఉంటానని దామచర్ల జనార్దన్ అన్నారు శుక్రవారం సాయంత్రం కొప్పోలు మసీద్ నందు టీడీపీ నాయకులు షేక్ వలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ మీకు ఏటువంటి సమస్య వచ్చిన మీకు అండగా వుంటాను అని తెలియజేసారు.గత టీడీపీ ప్రభుత్వం లోనే మీకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగినది, రేపు వచ్చేది టీడీపీ ప్రభుత్వం కనుకా మీకు ఏటువంటి పని కావాలి అన్న నేను చేయడానికి సిద్ధంగా వున్నాను తెలియజేసారు. ఈ కార్యక్రమం లో షేక్ కపిల్ బాషా, షేక్ అమ్మల్లా, షేక్ అజిజ్, షేక్ వలి, ఫఠాన్ మహమ్మద్ ఖాన్, షేక్ మస్తాన్,మత పెద్దలు పాల్గొనడం జరిగినది.

## పెద్దమ్మ తల్లి వార్షికోత్సవానికి 150 కిలోల బియ్యనీ అందించిన సంద్రుగు .శ్రీకాంత్



**చేగుంట. మార్చ్ 29. ( సి కే న్యూస్ )**చేగుంట మండల్ మక్కరాజ్ పేట గ్రామంలో జరగబోయే పెద్దమ్మ తల్లి. అమ్మవారి వార్షికొత్స వానికి రావాలని .చేగుంట పట్టణ కేంద్ర యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ కు .మక్క రాజుపేట ఆలయ ఉత్సవ కమిటీ పెద్దలు వారికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. అందుకుగాను తన వంతు సహాయంగా భగవంతుని ఆశీస్సులు నాపై ఉన్నంతవరకు సేవ చేయడంలో ముందు ఉంటానని వారు చెప్పారు మరియు. పెద్దమ్మ తల్లి వార్షికోత్సవానికి తన వంతు సహాయంగా.150 కిలోల బియ్యాన్ని ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది.

## మున్సిపల్ అధికారుల మొద్దు నిద్ర తో వృధాగా పోతున్న బోర్ల లోని నీరు



**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**మార్కాపురం మున్సిపాలిటీ లో సాగర్ నీరు వదలక పోవడం, పలువార్డులలో బోర్లకు నీరు అందక పోవడంతో ప్రజలు నీటి కోసం అల్లాడిపోతున్నారు. కొన్ని వార్డులలో మున్సిపల్ ట్యాంకుల నీరు కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులకు సరైన ప్లానింగ్ లేకపోవడంతో పట్టణ ప్రజలు నీటి కోసం అల్లాడిపోతున్నారు. మరికొన్ని వార్డులలో బోర్లకు వచ్చే వీటికి సరైన పైపులు వృధా చేస్తున్నారు బిగించకపోవడంతో నీరు కారుతూ రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి ఈ విధంగా నిరు వృధాగా పోతుండడంతో స్థానిక ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న మొద్దు నిద్రపోవడం గమనార్ధం...
నీరు ఈ విధంగా వృధాకపోవడం వల్ల ముందు ముందు ఎండలు ముదురుతుండటంతో బోర్ల నీటి జలాలు అడుగంటుకు పోయే అవకాశం ఉండొచ్చని నిపుణులు విశ్లేషించుకుంటున్నారు. పైపులు లీకేజీ పైపులు లీకేజీ రాకుండా చేయండి. ఎండాకాలం పట్టించు అధికారి లేరు నీళ్లు

## ఘనంగా టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు శనివారం ప్రకాశం జిల్లా జిల్లా ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఏమ్మెల్యే అభ్యర్థి శ్రీ దామచర్ల జనార్ధన్ రావు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ,జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ బాచిన చెంచు గరటయ్య ,తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది, పార్టీ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేసి అందరకీ 42వ పార్టీ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని,వారి అనంతరం వారి ఆశయాలను మరియు తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారు అని తెలిపారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎన్టీఆర్ స్ఫూర్తితో నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధన కోసం సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయడమే జరిగినది అని,రేపు జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం పార్టీకి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత

## తేనేటి విందుకు హాజరైన ఎమ్మెల్యే రాగమయి




**ఖమ్మం / తల్లాడ మార్చి 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకల్లో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్సకట్ల బాబు ఇంట్లో తేనేటి విందుకు హాజరైనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, కాప సుధాకర్, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, దగ్గుల నాగిరెడ్డి, వడ్డే రామారావు, తదితరులు పాల్గొన్నారు

## సుశీలమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్టా దయానంద్



**ఖమ్మం / తల్లాడ మార్చి 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ బొడ్రాయి బజారు లో శుక్రవారం యాచవరపు సుశీలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## తల్లాడలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..

హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి





**తల్లాడ, మార్చి 29 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):**తల్లాడ లూర్ధుమాత పుణ్యక్షేత్ర దేవాలయంలో రెవ.రెండ్ ఫాదర్ అజయ్ జోసెఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.
గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకొని తల్లాడ విచారణలో ఉన్నటువంటి ఎనిమిది గ్రామాలు సంఘస్తులందరూ భక్తిశ్రద్ధలతో పవిత్ర సిలువమార్గంలో ఆ ప్రభువు వారి పలికినటువంటి ఏడు మాటలు ధ్యానించుకుంటూ క్రైస్తవులందరును క్రీస్తు జ్యోతి కాలేజీ నుండి తల్లాడ విచారణ దేవాలయం వరకు సిలువ ప్రదక్షిణలు చేశారు. తొలుత సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అంబేద్కర్ నగర్ గ్రామంలో గుట్టపై శిలవమార్గం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తల్లాడ పట్టణంలో యేసుక్రీస్తు మోసిన సిలువను అనుసరిస్తూ ఆమె కూడా శిలువ మోశారు.
విచారణ గురువులు.ఫాదర్ అజయ్ జోసెఫ్ ఈ లోక పాప పరిహారంనకై దేవుని ప్రణాళిక దానికి నెరవేర్చటానికి ఏసుక్రీస్తు ప్రాణాలు అర్పించాడు అని ఫాదర్ తెలియపరిచి ఉన్నారు.విచారణ గురువులు, సహాయ గురువులు సిస్టర్స్ సంఘ పెద్దలు సంఘస్తులు దీక్ష సహోదరి సహోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బిజెపి గిరిజన మోర్చా అసెంబ్లీ ఇన్చార్జిగా బాలు నాయక్ నియామకం

- నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి గెలుపుకై కృషి చేస్తా
- బానోతు బాలు నాయక్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 29:**భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా హుజూర్నగర్ నియోజకవర్గం ఇన్చార్జిగా బానోతు బాలు నాయక్ ను నియమిస్తు తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కళ్యాణ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా నల్గొండ పార్లమెంట్ పరిధిలోని హుజూర్నగర్ నియోజకవర్గం గిరిజన మోర్చా ఇన్చార్జిగా మఠంపల్లి మండలంలోని కొత్త దొనబండ తండా గ్రామానికి చెందిన బానోతు బాలు నాయక్ ను రాష్ట్ర కమిటీ నియమించింది. బానోతు బాలు నాయక్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తానని, నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి గెలుపుకై కృషి చేస్తానని ఉన్నారు. అదేవిధంగా నా నియమాకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులుకు, బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకురాలు శ్రీలత రెడ్డి, నర్సింగ్ గౌడ్ మరియు మండల పార్టీ అధ్యక్షులు వివిధ మోర్చాల నాయకులు ఎల్లయ్య, కోటిరెడ్డి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన 2016-17 పదవతరగతి బ్యాచ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన గట్టు చందు కుటుంబానికి అండగా నిలిచిన 2016-17 పదవ తరగతి స్నేహితులు.ఈ రోజు వారి కుటుంబానికి 40,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో 2016-17 పదవ తరగతి స్నేహితులు పాల్గొనడం జరిగింది



**సికె న్యూస్:**తిరుపతి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు గారి కుమారుడు వెలగపల్లి నవీన్ గుప్తా గారిని గూడూరు పట్టణంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ బాబు టౌన్ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు బి.ప్రభాకర్ రావు, కిసాన్ మోక్ష గాలి ప్రకాష్ నాయుడు, ఓబీసీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నాగం హరికృష్ణ మరియు పలువురు నాయకులు.,

# సైబర్ విభాగంలో నిష్ణాతులైన పోలీస్ అధికారులతో సామాజిక మాధ్యమాలపై నిఘా

- సామాజిక మాధ్యమాలలో నిరాధారమైన, అసత్యాలను ప్రచారం చేస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటాము
- వాట్సాప్/టెలిగ్రామ్/ఫేస్ బుక్/ఇన్స్టాగ్రామ్, ఇతర గ్రూపులలో తప్పుడు సమాచారం ప్రచారం అయితే గ్రూప్ అడ్మిన్ దే పూర్తి బాధ్యత
- బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్.




**మార్చ్ 29 సి కె న్యూస్ బాపట్ల:** సామాజిక మాధ్యమాలలో నిరాధారమైన, అసత్యాలను ప్రచారం చేస్తే చట్ట ప్రకారం వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ గారు హెచ్చరించారు. మార్చి 29న శుక్రవారం జిల్లా ఎస్పీ సోషల్ మీడియాలో పోస్ట్ చెయ్యకూడని అంశాల గురించి, వాట్సాప్/టెలిగ్రామ్/ఫేస్ బుక్/ఇన్స్టాగ్రామ్, ఇతర గ్రూపులలోని అడ్మిన్ లు వ్యవహరించవలసిన తీరును గురించి, వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్ లు, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై తీసుకునే చర్యల గురించి వివరించారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్. మాట్లాడుతూ త్వరలో జరగబోనున్న సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సామాజిక మాధ్యమాలలో వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్లు, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సామాజిక మాధ్యమాలపై నిఘా ఉంచుట కొరకు పోలీస్ శాఖలోని ఐటి కోర్ విభాగంలో నిష్ణాతులైన పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. సరైన సమాచారం లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార పోస్టులు, వార్తలు సామాజిక మాధ్యమాలలో ఉంచినా, ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

వాట్సాప్/టెలిగ్రామ్/ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్/ట్విటర్ (ఎక్స్) మరియు ఇతర గ్రూపులలో ఎవరైనా ఏదైనా అనాలోచిత /తప్పుడు సమాచారం/ బెదిరింపులకు పాల్పడేవి పోస్ట్ చేయబడితే దానికి పూర్తి బాధ్యత గ్రూప్ అడ్మినే వహించాల్సి వస్తుందన్నారు. కనుక గ్రూప్ లో యాడ్ చేసే ప్రతి సభ్యుడు గురించిన వివరాలు అడ్మిన్ కి తప్పనిసరిగా తెలిసి ఉండాలన్నారు. ప్రతి పోస్టులను అడ్మిన్ పరిశీలించాలని, వివాదస్పద పోస్టులు, కామెంట్లు ఎవరైనా చేస్తే వెంటనే అడ్మిన్ వాటిని డిలీట్ చేయాలన్నారు. ఎవరైనా సభ్యులు అభ్యంతరకర పోస్టింగ్ లు చేసిన, అభ్యంతరకరంగా ప్రవర్తించిన వెంటనే వారిని గ్రూప్ నుండి తొలగించాలన్నారు. అభ్యంతకర, ఫేక్ న్యూస్, వదంతులు ప్రచారం చేసే వారి గురించి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వవలసిన బాధ్యత గ్రూప్ అడ్మిన్ పై ఉంటుందన్నారు. వివాదస్పద పోస్టింగ్ సంబంధించి అడ్మిన్ చర్యలు తీసుకోకుంటే వారిపై ఐ.పి.సి సెక్షన్ 153 ఏ, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

దేశ భద్రతకు ముప్పు కల్గించేవి, కుల, మత, వర్గ పోరుకు దారితీసేవి, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టేవి, తప్పుడు సమాచారం, అసభ్యకర, అభ్యంతర, నేరపూరితమైన బెదిరింపులకు పాల్పడేవి, వ్యక్తిగత పరపతి, మనోభావాలు దెబ్బతీసే విధంగా మార్ఫింగ్ చేసిన ఫోటోలు/వీడియోలు, ప్రజలను తప్పుదారి పట్టించే సమాచారం ఇతరులకు ఎట్టి పరిస్థితిలో షేర్ చేయకూడదని సూచించారు.

సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసభ్యకర, అభ్యంతరకర, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టింగులకు సంబంధించిన సమాచారం మీకు తెలిసిన యడల వెంటనే స్థానిక పోలీసులకు (లేదా) బాపట్ల జిల్లా ఎస్పీ హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

# శ్రీ వెలుగొండ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జరగబోవు తిరునాళ్ళకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు.

తిరునాళ్ళ సమయంలో దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా





**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)** ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లు కొనకనమిట్ల మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ వెలుగొండ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జరగబోవు తిరునాళ్ళ నేపధ్యంలో ఈ రోజు అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన దర్శి సబ్ డివిజన్ డిఎస్పీ ,పొదిలి సిఐ, కొనకనమిట్ల ఎస్ఐ .

ప్రకాశం జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి, ఐ.పి.యస్., ఆదేశాల మేరకు, దేవాలయ ప్రాంగణ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు, ఎగ్జిబిషన్ జరిగే స్థలాల వద్ద భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లపై దర్శి డిఎస్పీ ,పొదిలి సిఐ , కొనకనమిట్ల ఎస్ఐ సమీక్షించారు. భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధమైన క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, తిరునాళ్ళు ప్రశాంత వాతావరంలో జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

# మాడుగుల మండలంలో టిడిపి జేనసేన పార్టీలకు షాక్

**అనకాపల్లి సి కె న్యూస్ :**
తారువ గ్రామంలో మాడుగుల మండలం జంపెన గ్రామం నుండి గ్రామ సర్పంచ్ నేమాని గురువునాయుడు, సచివాలయం కన్వినర్ పచ్చికూర మాణిక్యం (చిన్న),గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వినర్ పెచ్చేటి శివాజీ అద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలి అన్న అనకాపల్లి జిల్లా నలుమూలల సమగ్ర అభివృద్ధి చెందాలి అన్న రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వములో జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మరియు అనకాపల్లి పార్లమెంటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు నాయకత్వం అవసరం అని భావించి మేమంతా సిద్ధం అనే నినాదంతో మీకుతోడుగా మీ వెంటే మేము అని 14 కుటుంబాలు టీడీపీ,జేనపార్టీల నుండి వచ్చిన తాటికొండ రాజు,తాటికొండసత్యవతి, తాటికొ%శీ%డ పార్వతి, మజ్జీకొండలరావు,పెచ్చెటి రమణమ్మ,ధర్మిసెట్టి చిన్నమ్మలు,వానపల్లి శివ నాగేష్,వానపల్లి లక్ష్మి,వానపల్లి రాము,మజ్జి నానాజీ, మిద్దె చిన్నారావు,మజ్జి జయరాం,తాటికొండ దేముల్లు,పెచ్చేటీ చిలుకునాయుడుల వారికి మాడుగుల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లే అనురాధ కండువాలు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరెబాబురావు ,జంపేన గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గోన్నారు

# నల్లగొండ గ్రామంలో అడవి పరిరక్షణ అవగాహన సదస్సు



**గొలుగొండ, సి కె న్యూస్ :** కే.డీ.పేట లో ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఎం మాకవరం నల్లగొండ గ్రామంలో డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్ సోషల్ అవేర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అడవులు తగలబడిన కలప అక్రమ రవాణా, జరిగిన తక్షణమే మా ఫారెస్ట్ అధికారులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, 1962-1963 ప్లాంటిషన్లో అపరిచితుల కదలికలు తెలిసిన తక్షణమే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి రేంజ్ సబ్ డీఎఫ్ఓ ఏ.సునీల్, కే.డీ.పేట రేంజ్ ఆఫీసర్, ఎస్. వెంకట్రావు, కే.డీ.పేట ఇన్చార్జ్ సుబ్బారావు, గార్డ్.ఎరుకులమ్మ, తదితరు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమాజానికి నిస్వార్ధంగా సేవ చేస్తున్నా వలంటీర్లపై అక్కాసు తగదు.. మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి అనురాధ.



**అనకాపల్లి సి కె న్యూస్ :** వాలంటీర్లను చూస్తే చంద్రబాబుతో పాటు తెలుగుదేశం పార్టీ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడతాయని, కాబట్టే వాలంటీర్లపై చంద్రబాబునాయుడు, ఆ పార్టీ నేతలతో పాటు దత్తపుత్రుడి నోట్లో నుంచి కించపరిచే మాటలు వినపడుతున్నాయని, మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ తారువలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళల అదృశ్యానికి వాలంటీర్లు కారణమని, తనకు అధికారం ఇస్తే వాలంటీర్ల వ్యవస్థ నడుం విరగ్గొడతానని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల కథ తేలుస్తాం అని బెదిరింపులకు దిగడం హాస్యాస్పదమని, విపక్షాలకు వాళ్ల జేబులు నిండడం లేదు కాబట్టే వారి కడుపులు మండుతున్నాయని, టీడీపీ వారి కడుపులు ఎందుకు మండుతున్నాయంటే..వారి జేబులు గతంలో మాదిరిగా నిండటం లేదు కాబట్టే మండుతున్నాయని, అందుకే వాలంటీర్లపై అక్కసు వెళ్లగక్కుతూ...నోటికొచ్చినట్లు మాట్లాడుతు వాలంటీర్లను ఉగ్రవాదులు, జిహాదీలు, స్లీపర్ సెల్స్తో పోల్చుతూ అత్యంత అవమానకరంగా మాట్లాడుతూ.. వాలంటీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేయడం బాధాకరమని, వాలంటీర్లు రూ.5వేల రూపాయిల గౌరవ వేతనంతో సమాజంలో నిస్వార్ధంగా సేవ చేస్తు కోవిడ్ మహమ్మారి టైంలో ఆ రోజు తెలుగుదేశం పార్టీ నేతలు వాళ్ల హాయిగా నిద్రపోతూ ఇళ్లకే పరిమితమైతే...ఇదే వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా గడప్ర గడపకూ సేవలందించిన విషయం గుర్తు చేసుకోవాలని తెలిపారు. అంత గొప్ప సేవచేసిన వీరిపై టీడీపీ నేతలు ఈ రకంగా మాట్లాడటం సిగ్గుచేటు అని ఆమె అసహనం వ్యక్తం చేశారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో 15 పాకలు దగ్ధం

ఘటన స్థలాన్ని పరిశీలించిన మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి అనురాధ.





**అనకాపల్లి సి కె న్యూస్ :** మండల పరిధిలోని శిరిజాంలోని గొంపన కల్లాలు చెందిన రైతుల 15 పాకలు విద్యుత్ సర్క్యూట్తో దగ్ధం అయ్యాయి. పాకలలోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. హుటాహుటినఘటన స్థలికి చేరుకున్న చోడవరం అగ్నిమాపక శకటం ,సిబ్బంది మంటలను అదుపు చేసారు. 55 బస్తాల ధాన్యం దగ్ధం అయ్యినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ఘటన స్థలానికి మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి అనురాధ చేరుకొని భాదితులను పరామర్శించారు. జరిగిన నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుల తరఫున ఆమె అధికారులను కోరారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.